ఆటో డ్రైవర్లకు భరోసా

'ఆటో డ్రైవర్ సేవలో' పథకానికి జిల్లాలో 25,193 మంది అర్హులు

4న రూ.15,000 చొప్పున జమ



విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): 'ఆటోడ్రైవర్ సేవలో' పథకానికి జిల్లాలో 25,193 మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు. 784 దరఖాస్తులను తిరస్కరించగా, మరో 329 దరఖాస్తులు వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు 'వాహనమిత్ర' పథకం కింద ఏడాదికి రూ.పది వేలు చొప్పున అందజేసేది. అయితే దానికి రెండు రెట్లు అధికంగా ఆటోడ్రైవర్ల నుంచి జరిమానాల రూపంలో తిరిగి వసూలు చేసేది. దీంతో ప్రభుత్వం తమ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆటోడ్రైవర్లు ఆవేదన వ్యక్తంచేసేవారు.

ప్రస్తుతానికి వస్తే...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 'స్త్రీశక్తి పథకం' కింద ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించింది. దాంతో ఆటోలకు డిమాండ్ కాస్త తగ్గడంతో వారంతా తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. 'ఆటోడ్రైవర్ సేవలో' పేరుతో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున అందజేస్తానని ప్రకటించారు. ఈ పథకం కింద అర్హులైన ... మిగతా 4వ పేజీలో

చెత్త కాంట్రాక్టర్ల మాయ!

పర్యావరణహితం కోసం ఓపెన్ టిప్పర్‌లలో తరలించడాన్ని నిలిపివేసిన జీవీఎంసీ

- సీసీఎస్ ప్రాజెక్టుకు రూపకల్పన... హుక్‌లోడర్‌లలో తరలించేందుకు టెండర్లు
- కానీ నిబంధనలకు విరుద్ధంగా రాత్రిపూట ఓపెన్ టిప్పర్‌లలోనే తరలింపు
- నిర్వహణ ఖర్చులు తగ్గించుకునేందుకు కాంట్రాక్టర్ల ఎత్తులు
- చోద్యం చూస్తున్న అధికారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగరంలో చెత్త తరలింపు పర్యావరణహితంగా, ప్రజలకు ఇబ్బంది లేకుండా జరిగేందుకు జీవీఎంసీ చేపట్టిన క్లోజ్డ్ కాంపాక్టర్ సిస్టమ్ (సీసీఎస్) ప్రాజెక్టులో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఓపెన్ టిప్పర్లలో తరలించడం వల్ల చెత్త గాల్లోకి ఎగిరి వెనుకవచ్చే వాహన చోదకులపై పడుతుండడంతో జీవీఎంసీ సీసీఎస్ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఈ ప్రాజెక్టు కింద చెత్తను ట్యాంకర్ల మాదిరిగా ఉండే హుక్ లోడర్లతో కాపులుప్పాడలోని యార్డుకు తరలించాలి. అయితే కాంట్రాక్టర్లు ఖర్చును తగ్గించుకునేందుకు రాత్రి వేళ ఓపెన్ టిప్పర్లతో తరలించేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు.



రాత్రిపూట ఓపెన్ టిప్పర్‌లో చెత్త తరలింపు


జీవీఎంసీ పరిధిలో ప్రతిరోజూ 1,100 టన్నుల చెత్త వస్తోంది. క్లాప్ వాహనాలు ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి సంబంధిత జోన్‌లోని ఎంఎస్ఎఫ్ (చెత్త తరలింపు కేంద్రం)కి తీసుకువెళ్లి అక్కడ సీసీఎస్ ప్రాజెక్టు కింద ఏర్పాటుచేసిన హాపర్ (గల్లా పెట్టె)లో వేయాలి. హాపర్‌లో పడిన చెత్తను ప్రత్యేక యంత్రం ప్రెస్ చేసి కేకు మాదిరిగా చేస్తుంది. అలా కేకు మాదిరిగా చేసిన చెత్తను ట్యాంకర్ వంటి హుక్ లోడర్‌లోకి లోడ్ చేస్తారు. ఇలా ఒకేసారి 12 టన్నుల చెత్తను ఒక ట్రిప్పులో హుక్ లోడర్ డంపింగ్ యార్డుకు తీసుకువెళ్లిపోతుంది. దీనివల్ల గాలికి ఎగిరి రోడ్లపై పడడం, వెనుకవచ్చే వాహన చోదకులకు ఇబ్బంది కలగడం వంటి సమస్యలు ఉండవు. ఇలాంటి ప్రాజెక్టును భీమిలి, ముడసర్లోవ, టౌన్‌కొత్తరోడ్డు, గాజువాక, చీమలాపల్లిలో జీవీఎంసీ ఏర్పాటుచేసింది. ఒక్కోచోట సీసీఎస్ ప్రాజెక్టు నిర్వహణ కోసం ... మిగతా 4వ పేజీలో



గజలక్ష్మిగా కనకమహాలక్ష్మి

బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారు మంగళవారం గజలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని లక్ష గాజులతో అలంకరించి సహస్ర నామార్చన నిర్వహించారు. బుధవారం శ్రీమహాలక్ష్మి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. అమ్మవారిని వివిధ కాయగూరలతో శాకంబరిగా అలంకరిస్తారు. - మహారాణిపేట/ఆంధ్రజ్యోతి


నేడు సీఎం ట్రాన్సిట్ హాల్ట్



గోపాలపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం విజయనగరం జిల్లా పర్యటనకు వెళుతూ కొద్దిసేపు విశాఖ విమానాశ్రయంలో ఆగనున్నారు. విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. విశాఖ నుంచి హెలికాప్టర్‌లో విజయనగరం చేరుకుంటారు. కార్యక్రమం ముగిసిన తరువాత అక్కడ నుంచి నేరుగా ఉండవల్లి వెళతారు. ముఖ్యమంత్రి టాన్సిట్ హాల్ట్ నేపథ్యంలో సీపీ శంఖబ్రతబాగ్చీ, డీసీపీ మేరీ ప్రశాంతి, సీఐఎస్ఎఫ్ అధికారి నవనీత్ కౌర్ విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.

వీఎంఆర్‌డీఏ బంపర్ ఆఫర్

- కాపులుప్పాడ లేవుట్‌లో వేలం లేకుండా ప్లాట్లు
- తొలి 20 మందికే అవకాశం
- గజం అప్‌సెట్ ధర రూ.23,500కే
- మిగిలిన ప్లాట్లకు వేలం



కాపులుప్పాడ లేఅవుట్

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) తొలిసారిగా బంపర్ ఆఫర్ ప్రకటించింది. లేఅవుట్లలో ఖాళీ ప్లాట్లకు ఇటీవల కాలంలో వేలం నిర్వహిస్తున్న అధికారులు కొత్త లేఅవుట్లు కూడా వేస్తున్నారు. తాజాగా అదానీ డేటా సెంటర్‌కు సమీపాన కాపులుప్పాడలో 21.52 ఎకరాల్లో కొత్త లేఅవుట్ వేసింది. అందులో మొత్తం 105 ప్లాట్లు ఉండగా వాటిని వేలం ద్వారా విక్రయించడానికి ఏర్పాట్లు చేసింది. అప్‌సెట్ ధర గజం రూ.23,500గా నిర్ణయించింది. అంటే వేలంలో ఎంత ఎక్కువకు పాడుకుంటే వారికే ఆయా ప్లాట్లు విక్రయిస్తారు. ఇందులో ఆఫర్ ఏమిటంటే...ప్లాట్ల కోసం దరఖాస్తు చేసుకున్న తొలి 20 మందికి ఎటువంటి వేలం లేకుండా కోరుకున్న సైజు ప్లాటు చ.గజం అప్‌సెట్ ధర అంటే రూ.23,500కే ఇస్తారు.

ఇవీ వివరాలు

కాపులుప్పాడ సర్వే నంబర్లు 68/1పి, 2పి, 98/2, 3లలో మొత్తం 21.52 ఎకరాల్లో లేఅవుట్ వేశారు. అందులో ప్లాటెడ్ ఏరియా 12.885 ఎకరాలు. అందులో 105 ప్లాట్లు వచ్చాయి. లేఅవుట్‌లో రహదారులకు 5.585 ... మిగతా 4వ పేజీలో

మలి వయసులో ప్రేమకు దూరం! | నేడు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం -5లో

ప్రైవేటుకు గనుల సీనరేజీ కాంట్రాక్టు

- రెండేళ్లకు రూ.432.43 కోట్లు చెల్లించేందుకు ముందుకువచ్చిన ఏఎంఆర్ కంపెనీ
- కేసులు రాయడానికి పరిమితం కానున్న గనుల శాఖ

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో గనుల సీనరేజీ వసూలు బాధ్యతను ప్రైవేటు కంపెనీకి అప్పగించారు. రెండేళ్లకు రూ.432.43 కోట్లు చెల్లించేందుకు ముందుకొచ్చిన ఏఎంఆర్ కంపెనీకి టెండర్ దక్కింది. సగటున నెలకు రూ.36 కోట్లు వంతున చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో గనుల శాఖ అక్రమ క్వారీయింగ్ చేసే వ్యక్తులపై దాడులు చేసి కేసులు రాయడానికి మాత్రమే పరిమితం కానున్నది.

ఉమ్మడి జిల్లాలో గనుల శాఖకు విశాఖపట్నంలో డీడీ, అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరుల్లో ఏడీ కార్యాలయాలు ఉన్నాయి. ఏటా జిల్లా నుంచి గనుల శాఖకు సుమారు రూ.200 కోట్ల ఆదాయం (గ్రానైట్, లేటరైట్, బ్లాక్ మెటల్, గ్రావెల్ క్వారీల ద్వారా) సమకూరుతుంది. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా సీనరేజీ వసూలు బాధ్యతను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలను రెండు కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించారు. విశాఖ జిల్లాకు సంబంధించి అప్పట్లో వైసీపీ నాయకులు అంగీకరించకపోవడంతో టెండర్లు ... మిగతా 4వ పేజీలో

నేడు సామాజిక పింఛన్ల పంపిణీ

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వివిధ వర్గాలకు సామాజిక పింఛన్లు బుధవారం ఉదయం పంపిణీ చేయనున్నారు. జిల్లాలో 1,60,200 మందికిగాను రూ.70.04 కోట్లు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి సోమవారమే అందజేశారు. నాలుగు గ్రామీణ మండలాల్లో 26,610మందికి రూ.11.02 కోట్లు, నగరంలో 1,33,590 మందికి రూ.58.83 కోట్లు వచ్చాయి. గత నెలలో నిలిపివేసిన దివ్యాంగులకు పింఛన్లు అందజేయనున్నారు.

గిరిజన గ్రామాల్లో నృసింహ దీక్షల ప్రచారం



గిరిజనులకు ఫొటోలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సింహాచలం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి క్షేత్ర మహాత్మ్యం, నృసింహ దీక్షలను గిరిజన గ్రామాల్లో సింహాద్రిమఠం వ్యవస్థాపకులు కసిరెడ్డి సురేంద్రబాబు ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని పలు గ్రామాల్లో తన బృందంతో పర్యటించి గిరిజనులకు హిందూ ధర్మ ప్రత్యేకతలను వివరించడంతో పాటు సింహాద్రినాథుని ఫొటోలు, వస్త్రాలను ఉచితంగా అందజేశారు.

పింఛన్ పెంపుపై హర్షం

పద్మనాభం-రూరల్,సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యేలకు పింఛన్ పెంచడంపై భీమిలి మాజీ ఎమ్మెల్యే ఆర్.ఎస్.డి.పి అప్పలనరసింహరాజు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గమ్మ తల్లి సారె ఊరేగింపు



అమ్మవారి సారెను ఊరేగిస్తున్న భక్తులు

భీమునిపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకుని గొల్లవీధి శ్రీ కృష్ణ జంక్షన్‌లో శ్రీ దుర్గమ్మవారిని ప్రతిష్ఠించి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా, రాత్రి అమ్మవారి సారె సామగ్రిని ఆలయ నుంచి ఊరేగింపుగా పట్టణ పురవీధుల్లో ఘనంగా డప్పు వాయిద్యములతో, బాణసంచాకాల్పులతో ఊరేగింపు నిర్వహించి, తిరిగి ఆలయానికి తీసుకువచ్చారు. మహిళా భక్తులు, భవానీ మాల ధారణ మాతలు, గొల్లవీధి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సింహాచలేశుని దర్శనం కోసం ఆలయంలో వేచివున్న భక్తులు



వృద్ధులు, దివ్యాంగుల కోసం 'కోరమాండల్' యాజమాన్యం అందించిన బ్యాటరీ కారు

అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి మంగళవారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సూర్యోదయానికే ఉత్తరాంధ్ర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల వారితో పాటు మహారాష్ట్ర నుంచి పర్యాటకులు సింహాద్రి అప్పన్న దర్శనం కోసం సింహాచలం కొండదిగువన గల తొలి పావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టి సింహగిరికి చేరుకున్నారు. తలనీలాల మొక్కులు తీర్చుకుని పవిత్ర గంగధారలో స్నానాలు ఆచరించాక స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

సింహాద్రి అప్పన్న స్వామిని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, జార్ఖండ్ హైకోర్టు న్యాయమూర్తి అలోక్ మెహ్రాలు దర్శించుకున్నారు. వారికి డిప్యూటీ ఈవో సింగం రాధ, పర్యవేక్షణాధికారులు అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నాక వారి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలు, అధికారులు స్వామివారి ప్రసాదాలను, ఫొటోలను వారికి అందజేశారు.

వైభవంగా సహస్ర తులసీ దళార్చన

సింహాద్రి అప్పన్నస్వామికి మంగళవారం వైభవంగా సహస్ర తులసీ దళార్చన చేశారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలను పూర్తి చేశాక ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామి, ఉభయదేవేరులను స్వర్ణాభరణాలతో అలంకరించి వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో పూజాది కార్యక్రమాలు చేపట్టి నారసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ తులసీ దళార్చన నిర్వహించారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చాక భక్తులకు ఆశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణాన్ని జరిపారు.



స్వామివారికి తులసీ దళార్చన చేస్తున్న అర్చకుడు



సీఎం కార్యదర్శి ప్రద్యుమ్నకు ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న అధికారులు

ఘనంగా తిరువీధి ఉత్సవం

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సింహాచలేశుని ఆలయంలో సాయంత్రం వైభవంగా తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. సువర్ణ, చతుర్భుజి తాయార్ అమ్మవార్ల ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి పల్లకీలో ఉంచారు. షోడశోపచారాలు సమర్పించాక మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ తిరువీధి ఉత్సవాన్ని జరిపారు. మార్గ మధ్యంలో అష్టదిక్పాలకులకు పూజలు చేసి నీరాజనాలిచ్చారు.

భక్తుల సేవలకు బ్యాటరీ కారు

సింహాద్రినాథుని దర్శనానికి విచ్చేసే భక్తుల సేవల కోసం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం సీఎస్సార్ నిధులతో బ్యాటరీ కారును సమకూర్చింది. సుమారు రూ.8 లక్షల విలువైన బ్యాటరీ కారుకు పూజలు జరిపాక కంపెనీ ఎండీ, సీఈవో శంకర్ సుబ్రహ్మణ్యం వాహన తాళాన్ని దేవస్థానం అధికారులకు అందజేశారు. ఈ వాహనాన్ని దివ్యాంగులు, వృద్ధులను బస్టాండ్ నుంచి అప్పన్న ఆలయానికి తీసుకువచ్చేందుకు వినియోగించాలని దేవస్థానం అధికారులు యోచిస్తున్నారు.



ఎండాడలో పూజలందుకున్న దుర్గాదేవి

కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

ఎండాడ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శరన్నవరాత్రి ఉత్సవాలను పలు ప్రాంతాల్లో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 8వ వార్డు పరిధిలోని ఎండాడలో ఉన్న దుర్గాదేవి ఆలయంలోని అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు రుద్రాభిషేకం చేశారు. అలాగే గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) ప్రాంగణంలో గల రాజరాజేశ్వరిదేవి ఆలయంలోని అమ్మవారు దుర్గాదేవిగా పూజలందుకున్నారు.



చంద్రంపాలెం దుర్గాలమ్మ



రాజరాజేశ్వరిగా జిమ్సర్‌లోని దుర్గాదేవి

కొమ్మాది: చంద్రంపాలెంలోని దుర్గాలమ్మ ఆలయంలోని అమ్మవారికి మంగళవారం వేకువజామున పంచామృత, సుగంధ జలాభిషేకాలు చేశాక దుర్గాదేవిగా అలంకరించారు. అనంతరం లక్ష కుంకుమార్చన, ఖడ్గమాల హోమం జరిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, కమిటీ అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు, కార్యదర్శి నాగోతితాతారావు, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలు ప్రారంభం

భీమునిపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : భీమిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.కోటితో నిర్మించిన మీటింగ్ హాలును మంగళవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవన నిర్మాణానికి జిల్లా పరిషత్, మండల పరిషత్, సీఎండీఎఫ్ నుంచి రు.20 లక్షలు చొప్పున నిధులు మంజూరవగా, హెచ్‌పీసీఎల్ రూ.40 లక్షలు సీఎస్ఆర్ నిధులను అందించిందని వివరించారు. ఈ భవనంతో మండల పరిషత్ కార్యాలయానికి అదనపు వసతి లభించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి వాసురాజు, జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, ఎంపీడీవో నరసింహారావు, టీడీపీ మండల అధ్యక్షుడు సరగడ అప్పారావు, కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, నేతలు చిక్కాల విజయ్‌బాబు, డీఎస్ఎన్ రాజు, గంటా నూకరాజు, కొప్పల రమేష్, నక్కా శ్రీధర్, అక్కరమాని వెంకటరావు, గరికిన కింగ్, అనిల్‌ప్రసాద్, చెట్టుపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని చారిత్రక కట్టడం గంట స్తంభాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. దాని పునరుద్ధరణకు ప్రతిపాదనలు రూపొందించాలని జోనల్ కమిషనరు ఒమ్మి అయ్యప్పనాయుడును ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ పబ్లిక్ వర్క్స్ ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఆయన తనయుడు రవితేజ బ్యాంకుల కాలనీలోని శివానందమూర్తి ఆశ్రమంలోని శ్రీఆద్యాది మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించారు. ఆయనతో బాటు ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అధికారులు

మరిడమ్మవారికి వెండిగాజులు బహూకరణ

భీమునిపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భీమిలి నాగ వంశీయుల ఆరాధ్య దేవత శ్రీ మరిడమ్మవారికి కాళ్ళ అప్పలస్వామి జ్ఞాపకార్థం ఆయన మనవడు కాళ్ళ రవిశంకర్ సుమారు రు.లక్షా 25 వేలు విలువైన నాలుగు వెండి గాజులు బహూకరించారు. మంగళవారం చిన్నబజారు, కాళ్ళ వీధి, నల్లివీధి, అప్పికొండ వీధి, కొంకి వీధి, గాడు వీధి, కృష్ణాకాలనీ ప్రాంత ప్రజలు అమ్మవారికి మొక్కులు తీర్చుకుని వారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా, రవిశంకర్ తండ్రి కాళ్ళ అప్పల నాగేశ్వరరావు దంపతులు చేతులమీదుగా వెండి గాజులను ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. ముత్యాలరావు, నాయకులు సంకురుభక్త సూరిబాబు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.



మరిడమ్మ ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడుకు వెండి గాజులు అందిస్తున్న కాళ్ళ రవి శంకర్, కుటుంబసభ్యులు

ఆటోడ్రైవర్లకు భరోసా

... 3వ పేజీ తరువాయి

వారంతా సెప్టెంబరు 17లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. జిల్లావ్యాప్తంగా 26,314 మంది 'ఆటోడ్రైవర్ సేవలో' పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆనందపురం మండలం నుంచి 1,472 మంది, భీమిలి నుంచి 1,206, పద్మనాభం నుంచి 693, పెందుర్తి నుంచి 992, జీవీఎంసీ జోన్-1 నుంచి 656, జీవీఎంసీ జోన్-2 నుంచి 4,254, జోన్-3 నుంచి 2,679, జోన్-4 నుంచి 2,011, జోన్-5 నుంచి 4,640, జోన్-6 నుంచి 4,543, జోన్-7 నుంచి 3,168 దరఖాస్తులు అందాయి. వీటన్నింటినీ పరిశీలించిన అధికారులు 25,193 మందిని అర్హులుగా గుర్తించారు. 784 మంది దరఖాస్తుదారులు అనర్హులుగా పేర్కొంటూ తిరస్కరించారు. 63 దరఖాస్తులను హోల్డ్‌లో ఉంచగా, ఎనిమిది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవికాకుండా వార్డు సచివాలయాల్లో 237 దరఖాస్తులు, ఎంపీడీవో కార్యాలయాల్లో 29 పెండింగ్‌లో ఉన్నాయి. దసరా రోజునే 'ఆటోడ్రైవర్ సేవలో' నిధులు జమ కావాల్సి ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలతో రెండు రోజులు ఆలస్యంగా అక్టోబరు నాలుగున పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నాలుగో తేదీ ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల్లో కార్యక్రమం ఏర్పాటుచేసి లబ్ధిదారులకు నిధులు జమ చేయనున్నట్టు రవాణా శాఖ జిల్లా ఉపకమిషనర్ వాసుదేవ్ తెలిపారు.

చెత్త కాంట్రాక్టర్ల మాయ!

... 3వ పేజీ తరువాయి

యంత్రాలను బిగించి, రెండు నుంచి ఆరు వరకు హుక్ లోడర్‌లు (ట్యాంకర్ లారీలు) సమకూర్చింది. ఎంఎస్ఎఫ్ వద్ద ఏర్పాటుచేసిన సీసీఎస్ ప్రాజెక్టుతో పాటు హుక్ లోడర్ల నిర్వహణను టెండరు ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించింది.

ఓపెన్ టిప్పర్లతో చెత్త తరలింపు

ఎంఎస్ఎఫ్‌ల నుంచి హుక్ లోడర్ల ద్వారా చెత్తను కాపులుప్పాడలోని యార్డుకు తరలించాల్సిన కాంట్రాక్టర్లు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. హుక్‌లోడర్లు మరమ్మతులకు గురైనా వాటికి రిపేర్లు చేయించడం లేదు. అయితే హుక్‌లోడర్లు తిరగకపోతే ఎంఎస్ఎఫ్‌లో చెత్తకుప్పలు పేరుకుపోతాయి కాబట్టి తమదైన వ్యూహాన్ని అమలుచేస్తున్నారు. క్లాప్ వాహనాల్లో వచ్చే చెత్తను హూపర్ (గల్లా)లో కాకుండా నేలపైనే అన్‌లోడ్ చేయించేస్తున్నారు. ఓపెన్ టిప్పర్లను అద్దెకు తెచ్చి రాత్రివేళ కాపులుప్పాడ యార్డుకు తరలించేస్తున్నారు. టౌన్‌కొత్తరోడ్డులోని ఎంఎస్ఎఫ్‌ను తీసుకుంటే అక్కడ సీసీఎస్ ప్రాజెక్టు కింద రెండు హూపర్‌లు (గల్లాపెట్టెలు), యంత్రాలు ఏర్పాటుచేశారు. ప్రతిరోజూ సుమారు 300 టన్నుల చెత్తను తరలించేందుకు ఆరు హుక్ లోడర్లు (టిప్పర్లను) అందుబాటులో ఉంచారు. సీసీఎస్‌ప్రాజెక్టుతోపాటు హుక్ లోడర్ల నిర్వహణ కాంట్రాక్టును టెండర్ ద్వారా రూ.2.2 కోట్లకు ఒకరికి అప్పగించారు. అయితే ఆ కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో సీసీఎస్ ప్రాజెక్టులోని ఒక యంత్రం పనిచేయడం లేదు. అలాగే రెండు హుక్‌లోడర్లు మూలనపడి ఉన్నాయి. అయినప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం రెండు గల్లాపెట్టెలు, ఆరు హుక్‌లోడర్లు పనిచేస్తున్నట్టు చూపించి జీవీఎంసీ నుంచి డీజిల్ డ్రా చేసుకుంటున్నారు. మరోవైపు ఎంఎస్ఎఫ్‌కు చేరిన చెత్తను రాత్రి వేళ ఓపెన్ టిప్పర్లలో కాపులుప్పాడ తరలిస్తున్నారు. ఇటీవల జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆ ప్రాజెక్టును పరిశీలించి కాంట్రాక్టర్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. సదరు కాంట్రాక్టర్‌ను తొలగించాలని నోటీస్ జారీచేశారు. కానీ అదే కాంట్రాక్టర్ అక్కడ పనిచేస్తుండడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళ ఓపెన్ టిప్పర్లతో చెత్తను యార్డుకు తరలిస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో మరి.

ప్రైవేటుకు గనుల సీనరేజీ కాంట్రాక్టు

... 3వ పేజీ తరువాయి

పిలవలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ జిల్లాకు టెండర్లు ఆహ్వానించగా ఈ నెలలో ఖరారు చేశారు. రెండేళ్లలో రూ.432.43 కోట్లు అంటే ఏడాదికి రూ.216.21 కోట్లు వంతున ప్రభుత్వానికి చెల్లించేలా టెండరు ఖరారుచేశారు. గనుల శాఖలో సిబ్బంది తక్కువగా ఉన్నారు. లీజులు మంజూరు, అప్పుడప్పుడు తనిఖీలకు మాత్రమే పరిమితమవుతున్నారు. అంతేతప్ప అక్రమ క్వారీయింగ్‌ను, పర్మిట్లు లేకుండా సాగుతున్న రవాణాను అరికట్టలేకపోతున్నారు. నర్సీపట్నం పరిధి నాతవరం మండలంలో లేటరైట్ తవ్వకాలపై అనేక ఆరోపణలు ఉన్నాయి. అక్కడ తవ్విన దానికి ప్రభుత్వానికి చెల్లించే సీనరేజీకి మధ్య భారీ తేడా ఉంది. రూ.కోట్లలో ఆదాయం కోల్పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అలాగే అనకాపల్లి ప్రాంతంలో అనుమతులు లేకుండా పలువురు మెటల్ తవ్వుకుంటున్నారు. ఇంకా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. వాటికి ఎటువంటి పర్మిట్లు లేవు. ఈ నేపథ్యంలో గ్రావెల్ నుంచి లేటరైట్ వరకూ ప్రతి దానికీ సీనరేజీ వసూలు చేసే బాధ్యతను ప్రైవేటు కంపెనీకి అప్పగించారు. ఆ కంపెనీ సొంతంగా మనుషులను నియమించుకుంటుంది. పర్మిట్లు లేకపోతే వాహనాలను గనుల శాఖకు అప్పగిస్తుంది. ఆ తరువాత జరిమానా వసూలుచేసే బాధ్యత ప్రైవేటు కంపెనీ తీసుకుంది. రెండు, మూడు రోజుల్లో ప్రైవేటు కంపెనీకి ఈ బాధ్యత అప్పగించనున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

వీఎంఆర్‌డీఏ బంపర్ ఆఫర్

... 3వ పేజీ తరువాయి

ఎకరాలు, ఓపెన్ స్పేస్‌గా 2.16 ఎకరాలు విడిచిపెట్టారు. ఇవి కాకుండా మౌలిక వసతులకు కొంత స్థలం కేటాయించారు. మొత్తం 105 ప్లాట్లలో వివిధ సైజులు ఉన్నాయి. 100/90 సైజులో 1,000 చ.గజాల ప్లాట్లు 35, 50/85 సైజులో 472.22 చ.గజాల ప్లాట్లు 29, 46/90 సైజులో 460 గజాల ప్లాట్లు 4, 50/80 సైజులో 444.44 గజాల ప్లాట్లు 11, 36/55 సైజులో 220 గజాల ప్లాట్లు 13, 36/50 సైజులో 200 గజాల ప్లాట్లు 13 ఉన్నాయి. వీటిలో దేనికైనా దరఖాస్తు చేసుకోవచ్చు. మొదట వచ్చిన దరఖాస్తుల్లో 20 మందికి వేలం లేకుండా అప్‌సెట్ ధరకే ఇస్తారు.

ఇది మంచి ఆఫర్

వీఎంఆర్‌డీఏ ఇప్పటివరకూ ఇలాంటి ఆఫర్లు ప్రకటించలేదు. కొనుగోలుదారుల్లో ఆసక్తి పెంచడానికి దీనిని ప్రవేశపెట్టాము. ఈ లేఅవుట్ డేటా సెంటర్లకు దగ్గరగా ఉండడం ప్రత్యేకత. ఐటీ రంగంలో ఉన్నవారికి అక్కడ ప్లాట్ తీసుకుంటే మంచి పెట్టుబడి అవుతుంది. **- విశ్వనాథన్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ**

నత్తనడకన స్వామిత్వ సర్వే

- సచివాలయ సిబ్బందితో నామమాత్రంగా నిర్వహణ
- మండలంలో నాలుగో వంతు కూడా పూర్తి కాని ప్రక్రియ

పద్మనాభం-రూరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఇళ్లస్థలాలకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి యజమానులకు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన స్వామిత్ర సర్వే మండలంలో నత్తనడకన సాగుతోంది. ఈ ప్రక్రియ ప్రారంభించి నెల రోజులైనా ఇప్పటి వరకూ పది పంచాయతీల్లోనే జరుగుతోంది. కేవలం సచివాలయ సిబ్బంది మాత్రమే పనిచేస్తుండడంతో పూర్తిస్థాయిలో లక్ష్యం నెరవేరడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెడ్డిపల్లి మేజర్ పంచాయతీతో పాటు 21 మైనర్ పంచాయతీలున్నాయి. 16 సచివాలయాల పరిధిలో సుమారు 25 వేల ఇళ్లు, 98 వేల జనాభా ఉన్నారు. సర్వే చేపట్టి నెలరోజులైనా ఇప్పటివరకూ నాలుగో వంతు కూడా పూర్తి కాలేదు. దీంతో ధ్రువీకరణ పత్రాలు ఎప్పటికి అందిస్తారో అధికారులకే తెలియాలి. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆన్‌లైన్‌లో సర్వే వివరాలు...

అత్యాధునిక పరికరాల సాయంతో సర్వే చేపట్టి ప్రజల ఆస్తులకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సి ఉంది. స్వామిత్వ సర్వేలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సర్వేయర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ సహాయకుడు బృందాలుగా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలి. రోవర్ లేదా టేపు సాయంతో కొలతలు పక్కాగా నిర్ధారించాలి. సర్వే అనంతరం సంబంధింత హక్కుదారులకు మ్యాప్‌తో కొలతల వివరాలు రాసివ్వాలి. అనంతరం ఈ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఈ ప్రక్రియను మండలంలో గత నెల మొదటి వారంలో ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో సర్వేకు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సర్వేయర్లు హాజరు కావడం లేదన్న ఆరోపణలున్నాయి. ఈ ముగ్గురు అధికారులు లేకుండా సర్వే చేయించినా లోపభూయిష్ఠంగా ఉంటుందన్న అభిప్రాయం ఉంది. కొలతలు, వివరాలు సక్రమంగా నమోదు కాకుండా గత ప్రభుత్వంలో చేపట్టిన రీ-సర్వే మాదిరి కష్టాలు తప్పవని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్వే లక్ష్యాలను పూర్తిస్థాయిలో నెరవేర్చేలా, హక్కుదారులకు ధ్రువీకరణ పత్రాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మలి వయసులో ప్రేమకు దూరం!



వృద్ధాప్యంలో ఒంటరవుతున్న తల్లిదండ్రులు

- మారుతున్న పిల్లల వ్యవహారశైలితోనే సమస్య
- మలిదశలో కోరుకునేది ప్రేమ, ఆప్యాయత
- వృత్తి, వ్యాపార రీత్యా దూరమవుతున్న పిల్లలు
- స్వార్థంతో పక్కన పెడుతున్న మరికొందరు

నేడు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): **పిల్లలే లోకంగా... వారి ఆలనా పాలనా... చదువు... పెళ్లి... ఇలా జీవితాలను త్యాగం చేసిన ఎంతోమంది తల్లిదండ్రులు మలి వయసులో కనీస ప్రేమకు దూరమవుతున్నారు. పలుకరించే దిక్కులేక... పట్టించుకునే పిల్లలు లేక వృద్ధాశ్రమాల్లో చరమాంకాన్ని భారంగా గడుపుతున్నారు. చిన్నప్పుడు గుండెలపై పెట్టుకుని పెంచిన పిల్లలే తీరని శోకాన్ని మిగులుస్తుండడంతో ఎంతోమంది తల్లిదండ్రులు మౌనంగా రోదిస్తున్నారు. వృద్ధాప్యంలో అండగా ఉండాల్సిన వారు అందనంత దూరానికి వెళ్లిపోవడంతో మనో వేదనకు గురవుతున్నారు. ఇది ప్రస్తుతం సామాజిక సమస్యగా మారిపోయింది.**

ప్రస్తుత తరం వృద్ధులైన తల్లిదండ్రులతో కలిసి ఉండేందుకు ఇష్టపడడం లేదు. అనేక కారణాలతో వేరయ్యేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచిన తల్లిదండ్రులు చూపించిన ప్రేమ, అనురాగాన్ని మరచిపోతున్నారు. వారు దగ్గరగానే ఉన్నా కలిసి ఉండేందుకు మొగ్గు చూపడంలేదు. ఉద్యోగం, వ్యాపారరంలాంటి కారణాలతో ఇతర ప్రాంతాల్లో నివసించేవారు కూడా తల్లిదండ్రులను తీసుకెళ్లేందుకు విముఖత చూపుతున్నారు. దీంతో ఎంతోమంది వృద్ధులు ఒంటరిగా గడపాల్సిన దుస్థితి ఎదురవుతోంది. మరికొందరు తమ తల్లిదండ్రులను

> 'ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాను. వారికి అన్ని సౌకర్యాలను సమకూర్చాను. కష్టపడి ఆస్తులు కూడబెట్టాను. పిల్లలు పెరిగి పెద్దవారయ్యారు. ఉద్యోగాలు రావడంతో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిపోయా రు. ఏడేళ్లుగా ఒంటరి జీవితం గడుపుతున్నాను. ఎప్పుడో వస్తే రెండు, మూడు రోజులుండి వెళ్లిపోతున్నారు. పి ల్లలతో కలిసి ఉండాలని, వారితో ఆడాలని, వారిని గుండెలపై పెట్టుకుని కథలు చెప్పాలని ఉంది. కానీ, సాధ్యం కావడం లేదు. ఈ జీవితం ఇక ఇంతే'
>
> ఇవీ నగరానికి చెందిన 72 ఏళ్ల వృద్ధుడు నారాయణమూర్తి మాటలు.

ఇది ఆయన ఒక్కరి సమస్యే కాదు. వృద్ధాప్యంలోకి అడుగు పెట్టిన ఎంతోమంది మానసిక వేదన. వారి ఇబ్బందులను సమాజానికి తెలియజేసేందుకు ఏటా అక్టోబరు ఒకటో తేదీన ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్థానిక, ప్రపంచ కార్యాచరణను నడిపించే వృద్ధులు.. మన ఆకాంక్షలు, శ్రేయస్సు, హక్కులు థీమ్‌తో నిర్వహిస్తున్నారు.

అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వృద్ధాప్యం అత్యంత సహజం. ఈ నిజాన్ని అంగీకరించడం లేదు. భవిష్యత్తులో తమకు ఇలాంటి పరిస్థితే ఎదురవుతుందనే వాస్తవాన్ని గుర్తించడం లేదు.

అనారోగ్య సమస్యలు

వృద్ధాప్యం అంటేనే రోగాలతో సహజీవనం. వయసు పైబడిన వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువవడంతో అనేక వ్యాధులు చుట్టుముడతాయి. మోకాళ్ల నొప్పులు, షుగర్, బీపీ, మతి మరుపుతోపాటు కొంత మంది మంచంపై నుంచి లేవలేని స్థితిలోకి చేరుతారు. వారికి అండగా నిలవాల్సిన పిల్లలు పట్టించుకోకపోవడంతో వృద్ధుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో చాలామంది బతుకులు ఈడుస్తుంటే.. మరికొందరు తమ ఇళ్లల్లోనే ఒంటరిగా మిగిలిపోతున్నారు. ఆర్థికంగా స్థితిమంతులు ఈ తరహా పనులు చేసుకునేందుకు మనుషులను పెట్టుకుంటున్నా.. ఆత్మీయంగా పలకరించే వారు, ప్రేమతో భోజనం పెట్టేవారు లేక మానసికంగా కుంగిపోతున్నారు.



బాధ్యతగా భావించాలి

ముదిమి వయసులో తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలదే. ఎంతో మంది దీనిని భారంగా భావిస్తున్నారు. చివరి మజిలీలో వారికి అండగా నిలిస్తే తమ పిల్లలకు మంచిని చెప్పినట్టేనని నిపుణులు సూచిస్తున్నారు. వృద్ధులైన తల్లిదండ్రులతో ప్రతిరోజూ కొంత సమయాన్ని గడపడం, వారిని ఆనందంగా ఉంచడమే పిల్లల బాధ్యత. తప్పనిసరి పరిస్థితుల్లో ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నా ప్రతిరోజూ తల్లిదండ్రులతో మాట్లాడడం, వారి యోగ క్షేమాలు తెలుసుకోవడం, అవసరాలను తీర్చే ఏర్పాట్లు చేయాలి. తల్లిదండ్రులు బతికి ఉన్న సమయంలో పట్టించుకోకుండా, వారు చనిపోయిన తరువాత గుక్కపట్టి ఏడ్చినా ప్రయోజనం ఉండదని గుర్తుంచుకోవాలి. పిల్లల ఆలోచనల్లో మార్పు వస్తేనే పండుటాకుల వ్యథ, వేదన తీరే అవకాశం ఉంది.

రోడ్డుపైనే మురుగు వ్యర్థాలు

- వారం రోజులుగా 22వ వార్డువాసుల అవస్థలు



శివాజీపార్క్ రోడ్డులో కుప్పగా వేసి మురుగు వ్యర్థాలు

మద్దిలపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డు పారిశుధ్య సిబ్బంది వింత చర్యలకు పాల్పడుతున్నారు. సమస్య పరిష్కరించాల్సిన సిబ్బంది కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యేలా వ్యవహరిస్తుండడంతో స్థానికులు మండిపడుతున్నారు. శివాజీ పార్కు రోడ్డులోని డ్రైనేజీ జామ్ అయిందని, టీడీపీ నేతకు చెందిన సవేరా ఫంక్షన్ హాల్ ర్యాంప్, మెట్లు పూర్తిగా తొలగించారు. ఆ తొలగించిన డెబ్రిస్, కాలువలోని మురుగును రోడ్డుకు అడ్డంగా వేశారు. అయిదు రోజులు గడుస్తున్నా ఈ మురుగు కుప్పను తొలగించలేదు. దీంతో శివాజీపార్కు రోడ్డులో రాకపోకలు సాగిస్తున్నా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో ముక్కులు మూసుకోవాల్సి వస్తోంది.

శివాజీపార్కు గ్యాస్ ఏజెన్సీ నుంచి బాబా ఆలయం వరకు కాలువ ఉంది. సవేరా ఫంక్షన్ హాలు పక్కన వేపచెట్టు వీధి వద్ద రోడ్డు మలుపు ఉంది. ఎగువ నుంచి వచ్చే మురుగు నీరు ఈ మలుపు వద్ద పూడిక ఉండడంతో నిలిచిపోయి మురుగు నీరు ముందుకు సాగడం లేదు. ఇక్కడ రోడ్డు ఓపెన్ చేసి మురుగును తీయాల్సిన పారిశుధ్య సిబ్బంది ఫంక్షన్ హాలు మెట్లు, ర్యాంప్ పూర్తిగా తొలగించడంపై స్థానికులు విమర్శిస్తున్నారు. అక్కడ ర్యాంప్ ఓపెన్ చేసిన మురుగునీరు ముందుకు కదలడం లేదు. దీంతో కావాలనే ర్యాంప్ విరగ్గొట్టారని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అయిదు రోజుల అవుతున్న మురుగు డెబ్రిస్ ఫంక్షన్ హాలుకు అడ్డంగా రోడ్డు మీదే ఉంచడం గమనార్హం. ఇప్పటికైనా రోడ్డుకు అడ్డంగా ఉన్న డెబ్రిస్‌ను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

పండుగ వేళ నాటుకోళ్లకు గిరాకీ

- కిలో రూ.1200- రూ.1500 వరకు పలుకుతున్న ధర



అమ్మకానికి ఉంచిన నాటు కోళ్లు



గిరి రాజా (పైన), చెన్నై జాతి కోళ్లు

ఆరిలోవ, సెప్టెంవబరు 30 (ఆంధ్రజ్యోతి) : విజయదశమి పండగ నేపథ్యంలో మాంసాహారానికి డిమాండ్ పెరిగింది. దసరా పండుగ అంటేనే వేట వేయడం, మాంసాహారం తినడం సంప్రదాయంగా వస్తోంది. ఈ క్రమంలో నాటు కోళ్లకు గిరాకీ ఏర్పడింది. దీంతో మార్కెట్లో ప్రత్యేకంగా నాటుకోళ్లను విక్రయిస్తున్నారు. నగర శివారు ఆదర్శనగర్, పరిసర ప్రాంతాల్లో నాటు కోళ్ల విక్రయ కేంద్రాలు వెలశాయి. కోడి సైజును బట్టి విక్రయాలు చేస్తున్నారు. సాధారణ సమయాల్లో కిలో లైవ్ కోడి రూ.600 నుంచి రూ.800కు విక్రయిస్తున్నారు. మార్కెట్లో నాటు కోళ్లతో పాటు గిరి రాజా, చెన్నై జాతి కోళ్లు కూడా విక్రయిస్తున్నారు. వీటిని కూడా అధిక శాతం మంది కొంటున్నారు. దసరా సమయం కావడంతో దీని ధర ఇంచుమించు రెట్టింపు చెబుతున్నారని కొనుగోలుదారులు చెబుతున్నారు.

ఇప్పుడు కిలో నాటు కోడి ధర రూ.1200 నుంచి రూ.1500 పలుకుతోందని అంటున్నారు. నాటు కోడి ధర ఎక్కువ ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఆశాజనకంగా ఉండడంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సత్యసాయి ప్రేమసదన్‌లో పాంచారాత్ర మహోత్సవాలు



పూజలు చేస్తున్న మహిళలు

ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని సత్యసాయి ప్రేమ సదన్ మందిరంలో దసరా పాంచారాత్ర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమాలకు మహిళా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అన్నపూర్ణాదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి అన్నాభిషేకం, సహస్ర అర్చన, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

దుర్గాదేవిగా అమ్మవారు



ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరు పార్వతీ ముక్తేశ్వరాలయంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాదేవి అవతారంలో అమ్మవారి దర్శనం భక్తులకు లభించింది. ప్రతి రోజూ జరుగుతున్న దశమి ప్రత్యేక పూజలకు ప్రతిరాజూ సమీప ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు.

జూ పార్కులో 2 నుంచి వన్య ప్రాణుల సప్తాహాలు


ఆరిలోవ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో అక్టోబరు 2వ తేదీ నుంచి 8 వరకు వన్య ప్రాణుల సప్తాహాలు నిర్వహిస్తున్నట్టు జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వన్య ప్రాణుల సంరక్షణ, విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో వన్యప్రాణుల వారోత్సవాలు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని వయసుల వారు పాల్గొనవచ్చని తెలిపారు. వివిధ పోటీల్లో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని కోరారు. బర్డ్ వాక్, రేఖా చిత్రాల పోటీలు, ప్రసంగం, ఫొటోగ్రఫీ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్టు క్యూరేటర్ తెలిపారు విజేతలకు మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు బహుమతులను ప్రదానం చేయనున్నట్టు ఆమె తెలిపారు. వివరాలకు జూ ఎడ్యుకేషన్ అధికారి సెల్ 78936 32900లో సంప్రదించాలని సూచించారు.

పోలమాంబ ఆలయంలో ఘనంగా చండీయాగం



దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

పెదవాల్తేరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యో తి) : పెదవాల్తేరులోని కరకచెట్టు పోలమాంబ దేవాలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు చండీహోమం నిర్వహించారు. భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకుడు సంప్రదాయ రీతిలో అర్చనలు, విశేష పూజలు ఉత్సవమూర్తికి అభిషేకాలు నిర్వ మించారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో కళావేదికపై సత్యరాజ్ సంగీతాలయ బృందంతో అన్నమాచార్య సంకీర్తనలు, నాట్య పరిమళ మ్యూజిక్ అండ్ డాన్స్ అకా డమీ వారు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అలరించాయి. అనంతరం ఆలయ ఈవో కె.గాయత్రి చేతుల మీదుగా కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక ఉత్సవాల్లో ప్రముఖ ఆధ్యాత్మకవేత్త ఎంవీ రాజశేఖర్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సినిమా గైడ్

- **ఓజీ** : మెలోడి, శారదా, జగదాంబ, రమాదేవి, సంగం, శరత్, లీలామహల్, శ్రీరామ, కిన్నెర, కామేశ్వరి, గోకుల్, వెంకటేశ్వర-1,2, శ్రీకన్య-2, శ్రీకన్య హెవెన్-3, మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య, మౌర్య (గోపాలపట్నం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం)
- **మిరాయి** : లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-1(పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **కిష్కిందపురి** : శ్రీరామా, నరసింహ (గోపాలపట్నం), (గాజువాక),
- **ఘాటీ** : గోకుల్, ముక్తాస్, (గాజువాక)
- **మహావతార్ నరసింహ** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 25, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 44, బెండకాయలు 30, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 36, బీరకాయలు 32, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 18, క్యారెట్ 48, దొండకాయలు 36, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 70, బరబాటి 36, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 60, బద్దచిక్కుడు 50, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 32, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 32, చిలగడదుంపలు 32, కంద 44, దేముడు చిక్కుడు 60, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 80, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 5, పాలకూర (కట్ట) 5, తోటకూర (కట్ట) 5, మామిడికాయలు 70, బూడిద గుమ్మడి కాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 80, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	115
లైవ్ ధర	135
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250

మహిళా ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించండి

- ఆర్టీసీ సిబ్బందికి ఆర్ఎం సూచన



మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మహిళా ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు అధికారులు, సిబ్బందికి సూచించారు. వాల్తేరు డిపోలో మంగళవారం జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ స్త్రీశక్తి అమలు తరువాత ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందన్నారు. ఈ సమయంలో వారికి కొంత అసౌకర్యం కలిగినా నచ్చజెప్పే ప్రయత్నం చేయాలన్నారు. కాంప్లెక్సుల్లోని సిబ్బంది, కంట్రోలర్లు మహిళలకు బస్సుల సమయం, రూట్ స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. సమావేశంలో డిపో మేనేజర్ సుధాకర్, ఇతర అధికారులు సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

నేడు రైతుబజార్‌కు సెలవు రద్దు

ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ రైతు బజార్‌కు బుధవారం సెలవును రద్దు చేశారు. నగరంలోని ఒక్కో రైతు బజార్‌కు వారంలో ఒక్కోరోజు సెలవు ఉంటుంది. ప్రతి బుధవారం ఎంవీపీ కాలనీ రైతు బజార్ సెలవు. అయితే విజయదశమి సందర్భంగా అధికారులు ఈ వారం సెలవు రద్దు చేశారు. ఉదయం, మధ్యాహ్నం యథావిధిగా విక్రయాలు ఉంటాయని, ముఖ్యంగా కూరగాయలతో పాటు పువ్వులు, పండ్లు, కొబ్బరికాయలు అందుబాటులో ఉంటాయని, కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్టేట్ అధికారి వరహాలు తెలిపారు.

'నాణ్యతా ప్రమాణాలపై దృష్టి పెట్టాలి'



ఔట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎగుమతి దారులు వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని కెన్సింగ్టన్ చెల్సియా రాయల్‌బరో డిప్యూటీ మేయర్ అరియన్ ఉదయ్ అరేటి అన్నారు. నోవాటెల్ హోటల్‌లో వీఎస్ఈజెడ్ మంగళవారం నిర్వహించిన ఇండియా యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఔట్‌రీచ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉత్పత్తుల నాణ్యత నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే ఉత్పత్తిదారులు గణనీయమైన ప్రయోజనం పొందుతారన్నారు. కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీధర్ రాష్ట్రంలోని ఎగుమతిదారులకు ఇండియా యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందతో కలిగే ప్రయోజనాలను వివరించారు. విశాఖ ఎస్ఈజెడ్ జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోష్ని కొరటి మాట్లాడుతూ ఎగుమతిదారులకు ఇండియా యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎంఈ శ్రీనివాస్ ముప్పాల, డిప్యూటి డెవలప్‌మెంట్ కమిషనర్ ఏవీ శివప్రసాదరెడ్డి, శ్రావణి షిప్పింగ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సాంబశివరావు, ఈపీసీఈఎస్ చైర్మన్ శ్రీకాంత్ బాడిగ, తదితరులు మాట్లాడారు.

టీఐసీ పాయింట్ వద్ద అన్న సమారాధన

ఆరిలోవ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : దేవీ నవరాత్రుల సందర్భంగా ఆరిలోవ టీఐసీ పాయింట్ వద్ద మంగళవారం జరిగిన మహాఅన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు ప్రతాపరుద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. సుమారు 5000 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ 12వ అధ్యక్షుడు గాడి సత్యం, 11వ వార్డు అధ్యక్షుడు ముగడ రాజారావు, వి మార్ట్ జూయలరీ అధినేత కాకి గంగరాజు, రమేశ్, రాపత్రి గణపతి తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం


శారదామాతకు పంచామృతాభిషేకం

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయిధ్యానమందిరంలో మంగళవారం ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి దాసరి శ్రీరామమూర్తి దంపతులతో కుంజర మహా గణపతి, శారదామాత, నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వాములకు జల, పంచామృతాభిషేకాలు జరిగాయి. సాయిబాబాకు కూడా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు వివిధ అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నరసింహనగర్ రైతుబజారుకు నేడు సెలవు రద్దు

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దసరా పండగ సందర్భంగా బుధవారం నరసింహనగర్ రైతుబజారును తెరవనున్నట్లు ఎస్టేట్ అధికారి పి.కొండబాబు తెలిపారు. వినియోగదారులకు ఇప్పటికే తాము మైక్‌లో తెలియజేసినట్లు చెప్పారు. ప్రతి బుధవారం రైతుబజారుకు సెలవు ఉండేదని, దాన్ని దసరా సందర్భంగా రద్దు చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డీడీ ప్రకటించారన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

హనుమంతు సేవలు స్ఫూర్తిదాయకం

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో పనిచేసిన జీవీఎంసీ ఆర్‌బీఎంయూపీ ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ప్రభాకర్ సేవలు స్ఫూర్తిదాయకమని సహచర ఉపాధ్యాయులు కొనియాడారు. మంగళవారం జీవీఎంసీ పరిధి 31వ వార్డు రమాదేవి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం సేవలందించిన హనుమంతు ప్రభాకర్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు.

నవంబరు 20 నుంచి గోవా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ బ్రాడ్ కాస్టింగ్ అండ్ సమాచార శాఖ, డైరెక్టరేట్ ఆఫ్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో ఈ ఏడాది నవంబరు 20 నుంచి 28 వరకు గోవాలోని పాంజి ప్రాంగణంలో 56వ అంతర్జాతీయ గోవా ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్టు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. 18 సంవత్సరాలు వయసు దాటినవారు ఇందులో పాల్గొనవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని డెలిగేట్స్ పాస్ పొందిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ఇతర వివరాలకు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శి బి.చిన్నారావును ఫోన్ (94415 71581)లో సంప్రదించాలని కోరారు.

చెట్టు కూలి తెగిపడిన విద్యుత్ హెచ్‌టీ లైన్లు

మాధవధార, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉత్తర నియోజకవర్గంలోని 51వ వార్డు 48ఎ బస్సులు తిరిగే మెయిన్ రోడ్డులో సోమవారం అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో కురిసిన భారీ వర్షానికి ఓ చెట్టు విరిగి పడటంతో హైటెన్షన్ విద్యుత్ తీగెలు తెగిపడ్డాయి. అదృష్టవశాత్తూ, అర్ధరాత్రి వేళ కావడంతో ఎలాంటి ప్రాణప్రమాదం జరగలేదు. మాధవధార ఎన్ఎస్‌టీఎల్ విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది సరఫరాను ఆపేసి తక్షణ చర్యలు చేపట్టారు. ప్రమాదంతో మాధవధార, ఉడాకాలనీ, కళింగనగర్, అంబేడ్కర్ కాలనీ ప్రాంతాలకు అర్ధరాత్రి రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కాస్త ఉపశమనం ఇచ్చాక, తిరిగి నివాసిత ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మంగళవారం ఉదయం 8 గంటల తర్వాత జీవీఎంసీ సిబ్బంది చెట్టును పూర్తిగా తొలగించాక, విద్యుత్ స్తంభాలపై కొత్త హెచ్‌టీ వైర్లు అమర్చి సరఫరాను పునరుద్ధరించారు. ఏఈ వెంకటేష్, సిబ్బంది సేవలందించారు.

గిరిజన గ్రామాల్లో నృసింహ దీక్షల ప్రచారం


గిరిజనులకు ఫొటోలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సింహాచలం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి క్షేత్ర మహత్యం, నృసింహ దీక్షలను గిరిజన గ్రామాల్లో సింహాద్రిమఠం వ్యవస్థాపకులు కసిరెడ్డి సురేంద్రబాబు ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలంలోని పలు గ్రామాల్లో తన బృందంతో పర్యటించి గిరిజనులకు హిందూ ధర్మ ప్రత్యేకతలను వివరించడంతో పాటు సింహాద్రినాధుని ఫొటోలు, వస్త్రాలను ఉచితంగా అందజేశారు.


శంకర నారాయణ అలంకరణలో దర్శనమిస్తున్న వెంకటేశ్వర స్వామి


సీతంపేటలో దుర్గాదేవి అమ్మవారు


అబిద్‌నగర్‌లో ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

భక్తిశ్రద్ధలతో దుర్గాష్టమి పూజలు

సీతమ్మధార, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దుర్గాష్టమి వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ రూపాల్లో అలంకరించిన అమ్మవార్ల మండపాల్లో మహిళలు సామూహికంగా కుంకుమ పూజలు చేశారు. సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్స్‌లో గల షిరిడి సాయిబాబా, వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని దుర్గాదేవిగా, వెంకటేశ్వర స్వామిని శంకర నారాయణ అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బండారు ప్రసాద్ పర్యవేక్షణలో ఉత్సవమూర్తులను పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ప్రసాదాన్ని అందచేశారు.

అబిద్‌నగర్‌లో...

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 44వ వార్డు అబిద్‌నగర్‌లో మహిళలు ఏర్పాటు చేసిన దుర్గమ్మను మంగళవారం ప్రత్యేకంగా అలంకరించారు. రెండో రోజు కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఉదయం అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మహిళల కుంకుమ పూజలు


సన్‌రైజ్ క్లబ్ వద్ద పూజల్లో పాల్గొన్న మహిళలు

కంచరపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గమ్మతల్లి మండపాల వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. జీవీఎంసీ 54వ వార్డు పరిధి సన్‌రైజ్ క్లబ్ వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుండడంతో మహిళలు, భవానీ మాలధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు కుంకుమ పూజ చేశారు. వివేకానంద వీధి, గొల్లకంచరపాలెం, బర్మాక్యాంప్, ఇందిరానగర్, సూర్యనగర్ గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కళలు మన సంస్కృతికి ప్రతిబింబాలు

▸▸ సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సలర్ ఆచార్య జీఎస్ఎన్ రాజు


సాంస్కృతిక వైభవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆచార్య జీఎస్ఎన్ రాజు తదితరులు

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కళలు మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిస్తాయని సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సలర్ ఆచార్య జీఎస్ఎన్ రాజు పేర్కొన్నారు. కళలపై మక్కువ పెంచుకోవడం ద్వారా తమలోని నైపుణ్యాన్ని వెలికితీయవచ్చన్నారు. మంగళవారం డాబాగార్డెన్స్‌లోని మెలోడి క్రియేటర్స్ కార్యాలయ ప్రాంగణంలో అక్టోబరు 4న మెలోడి క్రియేటర్స్ రజతోత్సవాల సాంస్కృతిక వైభవం పోస్టర్‌ను పలువురితో కలిసి ఆయన ఆవిష్కరించారు. సంస్థ అధ్యక్షుడు సీహెచ్‌వీ సత్యనారాయణ, కార్యదర్శి ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ అక్టోబరు 4న సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సాంస్కృతిక వైభవం, నటరత్న యువరత్న పేరున సినీ సంగీత విభావరి, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా రంగ ప్రముఖులు కొణతాల రాజు, వి.ప్రభాకర్, మేడామ స్వాన్‌రెడ్డి, అరుణకాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

సీతమ్మధార, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో గల బీజేపీ కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పాల్గొని చెక్కులను అందచేశారు. 26, 43, 47, 48, 50, 53 వార్డులకు చెందిన సాయి రేవత్, వెంకట వినాయక, అమర్ కుమార్, జామి నాగమణి, సూర్యకాంతం, జైశ్రీ, రాగాల కుమార్, దుర్గారావు, జ్ఞాని కృష్ణ, సుగుణ, త్రినాధరావు, మదిన వల్లి, మల్లేశ్వరరావు, కౌశిక్ తదితరులకు రూ.18,57,619 చెక్కులను అందచేశారు. ఎవరైనా అనారోగ్యానికి గురై ఆరోగ్యశ్రీ కాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో డబ్బు ఖర్చు చేసి వైద్యం పొందినప్పుడు ఒరిజనల్ వైద్య పరీక్ష బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని, అటువంటి వారు సహాయం పొందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్యామలా దీపిక, సురేష్ బాబు, టీడీపీ నాయకులు ఎండీ నజీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'పోర్టు ఆసుపత్రిని కాపాడుకుందాం'


ర్యాలీలో ప్లకార్డులు చూపుతూ నినదిస్తున్న పోరాట సంఘం ప్రతినిధులు

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుందామని సీఐటీయూ గౌరవాధ్యక్షుడు పద్మనాభరాజు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఆసుపత్రి ప్రైవేటీకరణ చేయొద్దని చేస్తున్న నిరసన మంగళవారంతో ఏడాది పూర్తయింది. దీనిలో భాగంగా పోర్టు కార్మికులు, సీఐటీయూ నాయకులు ఆసుపత్రి ఎదుట మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పోరాటం వల్ల ఆసుపత్రికి టెండర్ వేయడానికి ఎవరూ రాలేదని, ఆసుపత్రి అభివృద్ధి కోసం పోర్టు చైర్మన్ కమిటీ వేశారని చెప్పారు. పోర్టు సొంత నిధులతోనే ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. ఆసుపత్రి ప్రైవేటీకరణ ఆలోచన అనైతికమని, ఆసుపత్రి అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని పేర్కొన్నారు. 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం సరికాదని అన్నారు. పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ఏటా మహా నగర పాలక సంస్థకు సగటున రూ.65 కోట్ల పన్నులు చెల్లిస్తున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇవ్వడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందన్నారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్లు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు కె.సత్యనారాయణ, బి.జగన్, జె.సత్యనారాయణ, గణేష్, శంకరరావు, నరసింగరావు, త్రినాధరావు, ఈశ్వరరావు, రాఘవులు పాల్గొన్నారు.

కోచ్ రామచంద్ర సేవలు స్ఫూర్తిదాయకం

▸▸ ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి ప్రశంస


కోచ్ రామచంద్రను సత్కరిస్తున్న ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నిస్వార్థంగా సేవలందించడం స్ఫూర్తిదాయకమని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అన్నెపు నర్సింహమూర్తి పేర్కొన్నారు. గడిచిన రెండు దశాబ్దాలుగా బాస్కెట్‌బాల్ క్రీడలో ఉచితంగా శిక్షణ ఇస్తున్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఎంపీఈడీ (కోచ్) ఎ.రామచంద్రను మంగళవారంసత్కరించారు. ఈ సందర్భంగా నర్సింహమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం యువత నిరంతరం సెల్‌ఫోన్, ఆన్‌లైన్ గేమ్‌లకు పరిమితమైపోతున్నారన్నారు. దీంతో చెడుదారిలో వెళ్లేందుకు ఎక్కువగా అవకాశం ఏర్పడుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. రామచంద్రను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని తమకు అనుభవం ఉన్న రంగాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు ఇచ్చేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. కోచ్ రామచంద్ర మాట్లాడుతూ తనకు సహాయ సహకారాలు అందిస్తున్న డా.విజయమోహన్. డా.పల్లవి, సహచరులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే సేవలందిస్తున్నానన్నారు. తన సేవలను గుర్తించి సత్కరించిన ఏసీపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు


అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

అల్లిపురం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న 'ఆరోగ్యకరమైన మహిళ.. శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమంలో భాగంగా 41వవార్డులోని జ్ఞానాపురం పట్టణ ఆరోగ్యకేంద్రంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్యాధికారిణి లిఖిత ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మహిళలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంతో అంగన్వాడీ కార్యకర్తలు ప్రదర్శన ఏర్పాటు చేసి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా పీఎంజేఏవైపై గర్భిణులకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలను వివరించారు. వైద్యశిబిరంలో మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా జరిపారు. అనంతరం వైద్యపరికరాలు, ఆరోగ్య సంబంధ వస్తువులు, ఔషధాలపై కేంద్రం తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు జీఎస్టీ అసిస్టెంట్ చైర్మన్ డా.వినోద్‌కుమార్ అవగాహన కల్పించారు. జీఎస్టీ తగ్గింపు వలన ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ, కుష్టునివారణ అధికారి డా.రమేష్, డాక్టర్ జాన్ జుడే జాషువా, డాక్టర్ బాలాజీ, జ్ఞానాపురం, ఆర్‌పీ పేట, దయానందనగర్ ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ అందరి బాధ్యత: ఎంపీ గొల్ల బాబూరావు


కేంద్ర ఉక్కుశాఖ మంత్రి తనకు ఇచ్చిన సమాధాన ప్రతిని చూపుతున్న రాజ్యసభ సభ్యుడు గొల్లబాబూరావు

సీతంపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్ ప్లాంట్ సెంటిమెంట్‌తో కూడుకున్నదని, దీనికి క్యాప్టివ్ మైన్స్ కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు అన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఆగస్టు 20న పార్లమెంట్‌లో లిఖిత పూర్వకంగా ప్రశ్నించగా ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి సమాధానమిస్తూ ఇప్పటికే ఆర్థిక సహాయం అందించామని, ఉద్యోగులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉత్పత్తి పెంచుకొని పరిశ్రమ ముందుకు సాగటం లేదని తెలిపారన్నారు. మంత్రి సమాధానం సంతృప్తి తనకు సంతృప్తి కలిగించలేదన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లు ఇచ్చిన భరోసా ఇప్పుడు ఏమైందని, వారంతా ఇప్పుడు ఎక్కడున్నారని బాబూరావు ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేయడానికే మొగ్గు చూపుతోందని తనకు ఇచ్చిన సమాధానం ద్వారా అర్థమవుతుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సలహాలతో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు మంత్రిని కలుస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జి.వి. రవిరాజు పాల్గొన్నారు.

దశాబ్దాల కల నెరవేరిన వేళ..


తిక్కవానిపాలెం గ్రామానికి వేసిన బీటీ రోడ్డు

కంచరపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 55వ వార్డు పరిధి తిక్కవానిపాలెంలో నూతన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దశాబ్దాలుగా ఈ గ్రామం నుంచి కంచరపాలెం మెట్టుకు వెళ్లడానికి సరైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో స్థానికులు అనేక ఇబ్బందులు పడేవారు. రైల్వే స్థలం కావడంతో గతంలో ఈ ప్రాంతానికి రోడ్డు సదుపాయం కల్పించడానికి ఎవరూ ముందుకు రాలేదు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సంబంధిత అధికారులతో మాట్లాడి ఎట్టకేలకు బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం గ్రామంలో నూతన రోడ్డు పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. సుమారు రూ.20 లక్షలతో బీటీ రోడ్డు నిర్మించినట్టు గ్రామాధ్యక్షుడు ఉమ్మడి వాసుదేవరావు, కమిటీ సభ్యులు, ప్రజలు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

సింహాద్రి భక్తుల సేవలకు బ్యాటరీ కారు



సింహాచలం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సింహాద్రినాథుని దర్శనానికి విచ్చేసే భక్తుల సేవల కోసం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం సీఎస్సార్ నిధులతో బ్యాటరీ కారును సమకూర్చింది. సుమారు రూ.8 లక్షల విలువైన బ్యాటరీ కారుకు పూజలు జరిపాక కంపెనీ ఎండీ, సీఈవో శంకర్ సుబ్రహ్మణ్యం వాహన తాళాన్ని దేవస్థానం అధికారులకు అందజేశారు. ఈ వాహనాన్ని దివ్యాంగులు, వృద్ధులను బస్టాండ్ నుంచి అప్పన్న ఆలయానికి తీసుకువచ్చేందుకు వినియోగించాలని దేవస్థానం అధికారులు యోచిస్తున్నారు.

వీఎంఆర్‌డీఏ బంపర్ ఆఫర్

... 3వ పేజీ తరువాయి

ఎకరాలు, ఓపెన్ స్పేస్‌గా 2.16 ఎకరాలు విడిచిపెట్టారు. ఇవి కాకుండా మౌలిక వసతులకు కొంత స్థలం కేటాయించారు. మొత్తం 105 ప్లాట్లలో వివిధ సైజులు ఉన్నాయి. 100/90 సైజులో 1,000 చ.గజాల ప్లాట్లు 35, 50/85 సైజులో 472.22 చ.గజాల ప్లాట్లు 29, 46/90 సైజులో 460 గజాల ప్లాట్లు 4, 50/80 సైజులో 444.44 గజాల ప్లాట్లు 11, 36/55 సైజులో 220 గజాల ప్లాట్లు 13, 36/50 సైజులో 200 గజాల ప్లాట్లు 13 ఉన్నాయి. వీటిలో దేనికైనా దరఖాస్తు చేసుకోవచ్చు. మొదట వచ్చిన దరఖాస్తుల్లో 20 మందికి వేలం లేకుండా అప్‌సెట్ ధరకే ఇస్తారు.

ఇది మంచి ఆఫర్

వీఎంఆర్‌డీఏ ఇప్పటివరకూ ఇలాంటి ఆఫర్లు ప్రకటించలేదు. కొనుగోలుదారుల్లో ఆసక్తి పెంచడానికి దీనిని ప్రవేశపెట్టాము. ఈ లేఅవుట్ డేటా సెంటర్లకు దగ్గరగా ఉండడం ప్రత్యేకత. ఐటీ రంగంలో ఉన్నవారికి అక్కడ ప్లాట్ తీసుకుంటే మంచి పెట్టుబడి అవుతుంది. - విశ్వనాథన్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ

ఆటో డ్రైవర్లకు భరోసా

... 3వ పేజీ తరువాయి

వారంతా సెప్టెంబరు 17లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. జిల్లావ్యాప్తంగా 26,314 మంది 'ఆటోడ్రైవర్ సేవలో' పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆనందపురం మండలం నుంచి 1,472 మంది, భీమిలి నుంచి 1,206, పద్మనాభం నుంచి 693, పెందుర్తి నుంచి 992, జీవీఎంసీ జోన్-1 నుంచి 656, జీవీఎంసీ జోన్-2 నుంచి 4,254, జోన్-3 నుంచి 2,679, జోన్-4 నుంచి 2,011, జోన్-5 నుంచి 4,640, జోన్-6 నుంచి 4,543, జోన్-7 నుంచి 3,168 దరఖాస్తులు అందాయి. వీటన్నింటినీ పరిశీలించిన అధికారులు 25,193 మందిని అర్హులుగా గుర్తించారు. 784 మంది దరఖాస్తుదారులు అనర్హులుగా పేర్కొంటూ తిరస్కరించారు. 63 దరఖాస్తులను హోల్డ్‌లో ఉంచగా, ఎనిమిది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవికాకుండా వార్డు సచివాలయాల్లో 237 దరఖాస్తులు, ఎంపీడీవో కార్యాలయాల్లో 29 పెండింగ్‌లో ఉన్నాయి. దసరా రోజునే 'ఆటోడ్రైవర్ సేవలో' నిధులు జమ కావాల్సి ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలతో రెండు రోజులు ఆలస్యంగా అక్టోబరు నాలుగున పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నాలుగో తేదీ ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల్లో కార్యక్రమం ఏర్పాటుచేసి లబ్ధిదారులకు నిధులు జమ చేయనున్నట్టు రవాణా శాఖ జిల్లా ఉపకమిషనర్ వాసుదేవ్ తెలిపారు.

ప్రైవేటుకు గనుల సీనరేజీ కాంట్రాక్టు

... 3వ పేజీ తరువాయి

పిలవలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ జిల్లాకు టెండర్లు ఆహ్వానించగా ఈ నెలలో ఖరారు చేశారు. రెండేళ్లలో రూ.432.43 కోట్లు అంటే ఏడాదికి రూ.216.21 కోట్లు వంతున ప్రభుత్వానికి చెల్లించేలా టెండరు ఖరారుచేశారు.

గనుల శాఖలో సిబ్బంది తక్కువగా ఉన్నారు. లీజులు మంజూరు, అప్పుడప్పుడు తనిఖీలకు మాత్రమే పరిమితమవుతున్నారు. అంతేతప్ప అక్రమ క్వారీయింగ్‌ను, పర్మిట్లు లేకుండా సాగుతున్న రవాణాను అరికట్టలేకపోతున్నారు. నర్సీపట్నం పరిధి నాతవరం మండలంలో లేటరైట్ తవ్వకాలపై అనేక ఆరోపణలు ఉన్నాయి. అక్కడ తవ్విన దానికి ప్రభుత్వానికి చెల్లించే సీనరేజీకి మధ్య భారీ తేడా ఉంది. రూ.కోట్లలో ఆదాయం కోల్పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అలాగే అనకాపల్లి ప్రాంతంలో అనుమతులు లేకుండా పలువురు మెటల్ తవ్వుకుంటున్నారు. ఇంకా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. వాటికి ఎటువంటి పర్మిట్లు లేవు. ఈ నేపథ్యంలో గ్రావెల్ నుంచి లేటరైట్ వరకూ ప్రతి దానికీ సీనరేజీ వసూలు చేసే బాధ్యతను ప్రైవేటు కంపెనీకి అప్పగించారు. ఆ కంపెనీ సొంతంగా మనుషులను నియమించుకుంటుంది. పర్మిట్లు లేకపోతే వాహనాలను గనుల శాఖకు అప్పగిస్తుంది. ఆ తరువాత జరిమానా వసూలుచేసే బాధ్యత ప్రైవేటు కంపెనీ తీసుకుంది. రెండు, మూడు రోజుల్లో ప్రైవేటు కంపెనీకి ఈ బాధ్యత అప్పగించనున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

చెత్త కాంట్రాక్టర్ల మాయ!

... 3వ పేజీ తరువాయి

యంత్రాలను బిగించి, రెండు నుంచి ఆరు వరకు హుక్ లోడర్‌లు (ట్యాంకర్ లారీలు) సమకూర్చింది. ఎంఎస్ఎఫ్ వద్ద ఏర్పాటుచేసిన సీసీఎస్ ప్రాజెక్టుతోపాటు హుక్ లోడర్ల నిర్వహణను టెండరు ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించింది.

ఓపెన్ టిప్పర్లతో చెత్త తరలింపు

ఎంఎస్ఎఫ్‌ల నుంచి హుక్ లోడర్ల ద్వారా చెత్తను కాపులుప్పాడలోని యార్డుకు తరలించాల్సిన కాంట్రాక్టర్లు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. హుక్‌లోడర్లు మరమ్మతులకు గురైనా వాటికి రిపేర్లు చేయించడం లేదు. అయితే హుక్‌లోడర్లు తిరగకపోతే ఎంఎస్ఎఫ్‌లో చెత్తకుప్పలు పేరుకుపోతాయి కాబట్టి తమదైన వ్యూహాన్ని అమలుచేస్తున్నారు. క్లాప్ వాహనాల్లో వచ్చే చెత్తను హూపర్ (గల్లా)లో కాకుండా నేలపైనే అన్‌లోడ్ చేయించేస్తున్నారు. ఓపెన్ టిప్పర్లను అద్దెకు తెచ్చి రాత్రివేళ కాపులుప్పాడ యార్డుకు తరలించేస్తున్నారు. టౌన్‌కొత్తరోడ్డులోని ఎంఎస్ఎఫ్‌ను తీసుకుంటే అక్కడ సీసీఎస్ ప్రాజెక్టు కింద రెండు హూపర్‌లు (గల్లాపెట్టెలు), యంత్రాలు ఏర్పాటుచేశారు. ప్రతిరోజూ సుమారు 300 టన్నుల చెత్తను తరలించేందుకు ఆరు హుక్ లోడర్లు (టిప్పర్లను) అందుబాటులో ఉంచారు. సీసీఎస్‌ప్రాజెక్టుతోపాటు హుక్ లోడర్ల నిర్వహణ కాంట్రాక్టును టెండర్ ద్వారా రూ.2.2 కోట్లకు ఒకరికి అప్పగించారు. అయితే ఆ కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో సీసీఎస్ ప్రాజెక్టులోని ఒక యంత్రం పనిచేయడం లేదు. అలాగే రెండు హుక్‌లోడర్లు మూలనపడి ఉన్నాయి. అయినప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం రెండు గల్లాపెట్టెలు, ఆరు హుక్‌లోడర్లు పనిచేస్తున్నట్టు చూపించి జీవీఎంసీ నుంచి డీజిల్ డ్రా చేసుకుంటున్నారు. మరోవైపు ఎంఎస్ఎఫ్‌కు చేరిన చెత్తను రాత్రి వేళ ఓపెన్ టిప్పర్లలో కాపులుప్పాడ తరలిస్తున్నారు. ఇటీవల జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆ ప్రాజెక్టును పరిశీలించి కాంట్రాక్టర్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. సదరు కాంట్రాక్టర్‌ను తొలగించాలని నోటీస్ జారీచేశారు. కానీ అదే కాంట్రాక్టర్ అక్కడ పనిచేస్తుండడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళ ఓపెన్ టిప్పర్లతో చెత్తను యార్డుకు తరలిస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటో మరి.

మలి వయసులో ప్రేమకు దూరం!



వృద్ధాప్యంలో ఒంటరవుతున్న తల్లిదండ్రులు

- మారుతున్న పిల్లల వ్యవహారశైలితోనే సమస్య
- మలిదశలో కోరుకునేది ప్రేమ, ఆప్యాయత
- వృత్తి, వ్యాపార రీత్యా దూరమవుతున్న పిల్లలు
- స్వార్థంతో పక్కన పెడుతున్న మరికొందరు

నేడు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): **పిల్లలే లోకంగా... వారి ఆలనా పాలనా... చదువు... పెళ్లి... ఇలా జీవితాలను త్యాగం చేసిన ఎంతోమంది తల్లిదండ్రులు మలి వయసులో కనీస ప్రేమకు దూరమవుతున్నారు. పలుకరించే దిక్కులేక... పట్టించుకునే పిల్లలు లేక వృద్ధాశ్రమాల్లో చరమాంకాన్ని భారంగా గడుపుతున్నారు. చిన్నప్పుడు గుండెలపై పెట్టుకుని పెంచిన పిల్లలే తీరని శోకాన్ని మిగులుస్తుండడంతో ఎంతోమంది తల్లిదండ్రులు మౌనంగా రోదిస్తున్నారు. వృద్ధాప్యంలో అండగా ఉండాల్సిన వారు అందనంత దూరానికి వెళ్లిపోవడంతో మనో వేదనకు గురవుతున్నారు. ఇది ప్రస్తుతం సామాజిక సమస్యగా మారిపోయింది.**

ప్రస్తుత తరం వృద్ధులైన తల్లిదండ్రులతో కలిసి ఉండేందుకు ఇష్టపడడం లేదు. అనేక కారణాలతో వేరయ్యేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచిన తల్లిదండ్రులు చూపించిన ప్రేమ, అనురాగాన్ని మరచిపోతున్నారు. వారు దగ్గరగానే ఉన్నా కలిసి ఉండేందుకు మొగ్గు చూపడంలేదు. ఉద్యోగం, వ్యాపారరంలాంటి కారణాలతో ఇతర ప్రాంతాల్లో నివసించేవారు కూడా తల్లిదండ్రులను తీసుకెళ్లేందుకు విముఖత చూపుతున్నారు. దీంతో ఎంతోమంది వృద్ధులు ఒంటరిగా గడపాల్సిన దుస్థితి ఎదురవుతోంది. మరికొందరు తమ తల్లిదండ్రులను అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వృద్ధాప్యం అత్యంత సహజం. ఈ నిజాన్ని అంగీకరించడం లేదు. భవిష్యత్తులో తమకు ఇలాంటి పరిస్థితే ఎదురవుతుందనే వాస్తవాన్ని గుర్తించడం లేదు.

> 'ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాను. వారికి అన్ని సౌకర్యాలను సమకూర్చాను. కష్టపడి ఆస్తులు కూడబెట్టాను. పిల్లలు పెరిగి పెద్దవారయ్యారు. ఉద్యోగాలు రావడంతో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిపోయా రు. ఏడేళ్లుగా ఒంటరి జీవితం గడుపుతున్నాను. ఎప్పుడో వస్తే రెండు, మూడు రోజులుండి వెళ్లిపోతున్నారు. పి ల్లలతో కలిసి ఉండాలని, వారితో ఆడాలని, వారిని గుండెలపై పెట్టుకుని కథలు చెప్పాలని ఉంది. కానీ, సాధ్యం కావడం లేదు. ఈ జీవితం ఇక ఇంతే'
>
> ఇవీ నగరానికి చెందిన 72 ఏళ్ల వృద్ధుడు నారాయణమూర్తి మాటలు.
>
> ఇది ఆయన ఒక్కరి సమస్యే కాదు. వృద్ధాప్యంలోకి అడుగు పెట్టిన ఎంతోమంది మానసిక వేదన. వారి ఇబ్బందులను సమాజానికి తెలియజేసేందుకు ఏటా అక్టోబరు ఒకటో తేదీన ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్థానిక, ప్రపంచ కార్యాచరణను నడిపించే వృద్ధులు.. మన ఆకాంక్షలు, శ్రేయస్సు, హక్కులు థీమ్‌తో నిర్వహిస్తున్నారు.

అనారోగ్య సమస్యలు

వృద్ధాప్యం అంటేనే రోగాలతో సహజీవనం. వయసు పైబడిన వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువవడంతో అనేక వ్యాధులు చుట్టుముడతాయి. మోకాళ్ల నొప్పులు, షుగర్, బీపీ, మతి మరుపుతోపాటు కొంత మంది మంచంపై నుంచి లేవలేని స్థితిలోకి చేరుతారు. వారికి అండగా నిలవాల్సిన పిల్లలు పట్టించుకోకపోవడంతో వృద్ధుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో చాలామంది బతుకులు ఈడుస్తుంటే.. మరికొందరు తమ ఇళ్లల్లోనే ఒంటరిగా మిగిలిపోతున్నారు. ఆర్థికంగా స్థితిమంతులు ఈ తరహా పనులు చేసుకునేందుకు మనుషులను పెట్టుకుంటున్నా.. ఆత్మీయంగా పలకరించే వారు, ప్రేమతో భోజనం పెట్టేవారు లేక మానసికంగా కుంగిపోతున్నారు.



బాధ్యతగా భావించాలి

ముదిమి వయసులో తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలదే. ఎంతో మంది దీనిని భారంగా భావిస్తున్నారు. చివరి మజిలీలో వారికి అండగా నిలిస్తే తమ పిల్లలకు మంచిని చెప్పినట్టేనని నిపుణులు సూచిస్తున్నారు. వృద్ధులైన తల్లిదండ్రులతో ప్రతిరోజూ కొంత సమయాన్ని గడపడం, వారిని ఆనందంగా ఉంచడమే పిల్లల బాధ్యత. తప్పనిసరి పరిస్థితుల్లో ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నా ప్రతిరోజూ తల్లిదండ్రులతో మాట్లాడడం, వారి యోగ క్షేమాలు తెలుసుకోవడం, అవసరాలను తీర్చే ఏర్పాట్లు చేయాలి. తల్లిదండ్రులు బతికి ఉన్న సమయంలో పట్టించుకోకుండా, వారు చనిపోయిన తరువాత గుక్కపట్టి ఏడ్చినా ప్రయోజనం ఉండదని గుర్తుంచుకోవాలి. పిల్లల ఆలోచనల్లో మార్పు వస్తేనే పండుటాకుల వ్యథ, వేదన తీరే అవకాశం ఉంది.

రోడ్డుపైనే మురుగు వ్యర్థాలు

- వారం రోజులుగా 22వ వార్డువాసుల అవస్థలు



శివాజీపార్క్ రోడ్డులో కుప్పగా వేసి మురుగు వ్యర్థాలు

మద్దిలపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డు పారిశుధ్య సిబ్బంది వింత చర్యలకు పాల్పడుతున్నారు. సమస్య పరిష్కరించాల్సిన సిబ్బంది కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యేలా వ్యవహరిస్తుండడంతో స్థానికులు మండిపడుతున్నారు. శివాజీ పార్కు రోడ్డులోని డ్రైనేజీ జామ్ అయిందని, టీడీపీ నేతకు చెందిన సవేరా ఫంక్షన్ హాల్ ర్యాంప్, మెట్లు పూర్తిగా తొలగించారు. ఆ తొలగించిన డెబ్రిస్, కాలువలోని మురుగును రోడ్డుకు అడ్డంగా వేశారు. అయిదు రోజులు గడుస్తున్నా ఈ మురుగు కుప్పను తొలగించలేదు. దీంతో శివాజీపార్కు రోడ్డులో రాకపోకలు సాగిస్తున్నా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో ముక్కులు మూసుకోవాల్సి వస్తోంది.

శివాజీపార్కు గ్యాస్ ఏజెన్సీ నుంచి బాబా ఆలయం వరకు కాలువ ఉంది. సవేరా ఫంక్షన్ హాలు పక్కన వేపచెట్టు వీధి వద్ద రోడ్డు మలుపు ఉంది. ఎగువ నుంచి వచ్చే మురుగు నీరు ఈ మలుపు వద్ద పూడిక ఉండడంతో నిలిచిపోయి మురుగు నీరు ముందుకు సాగడం లేదు. ఇక్కడ రోడ్డు ఓపెన్ చేసి మురుగును తీయాల్సిన పారిశుధ్య సిబ్బంది ఫంక్షన్ హాలు మెట్లు, ర్యాంప్ పూర్తిగా తొలగించడంపై స్థానికులు విమర్శిస్తున్నారు. అక్కడ ర్యాంప్ ఓపెన్ చేసిన మురుగునీరు ముందుకు కదలడం లేదు. దీంతో కావాలనే ర్యాంప్ విరగ్గొట్టారని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అయిదు రోజుల అవుతున్న మురుగు డెబ్రిస్ ఫంక్షన్ హాలుకు అడ్డంగా రోడ్డు మీదే ఉంచడం గమనార్హం. ఇప్పటికైనా రోడ్డుకు అడ్డంగా ఉన్న డెబ్రిస్‌ను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

దుర్గాదేవిగా అమ్మవారు



ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరు పార్వతీ ముక్తేశ్వరాలయంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాదేవి అవతారంలో అమ్మవారి దర్శనం భక్తులకు లభించింది. ప్రతి రోజూ జరుగుతున్న దశమి ప్రత్యేక పూజలకు ప్రతిరాజూ సమీప ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు.

పండుగ వేళ నాటుకోళ్లకు గిరాకీ

- కిలో రూ.1200- రూ.1500 వరకు పలుకుతున్న ధర



అమ్మకానికి ఉంచిన నాటు కోళ్లు





గిరి రాజా (పైన), చెన్నై జాతి కోళ్లు

ఆరిలోవ, సెప్టెంవబరు 30 (ఆంధ్రజ్యోతి) : విజయదశమి పండగ నేపథ్యంలో మాంసాహారానికి డిమాండ్ పెరిగింది. దసరా పండుగ అంటేనే వేట వేయడం, మాంసాహారం తినడం సంప్రదాయంగా వస్తోంది. ఈ క్రమంలో నాటుకోళ్లకు గిరాకీ ఏర్పడింది. దీంతో మార్కెట్లో ప్రత్యేకంగా నాటుకోళ్లను విక్రయిస్తున్నారు. నగర శివారు ఆదర్శనగర్, పరిసర ప్రాంతాల్లో నాటుకోళ్ల విక్రయ కేంద్రాలు వెలశాయి. కోడి సైజును బట్టి విక్రయాలు చేస్తున్నారు. సాధారణ సమయాల్లో కిలో లైవ్ కోడి రూ.600 నుంచి రూ.800కు విక్రయిస్తున్నారు. మార్కెట్లో నాటు కోళ్లతో పాటు గిరి రాజా, చెన్నై జాతి కోళ్లు కూడా విక్రయిస్తున్నారు. వీటిని కూడా అధిక శాతం మంది కొంటున్నారు. దసరా సమయం కావడంతో దీని ధర ఇంచుమించు రెట్టింపు చెబుతున్నారని కొనుగోలుదారులు చెబుతున్నారు.

ఇప్పుడు కిలో నాటు కోడి ధర రూ.1200 నుంచి రూ.1500 పలుకుతోందని అంటున్నారు. నాటు కోడి ధర ఎక్కువ ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఆశాజనకంగా ఉండడంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సత్యసాయి ప్రేమసదన్‌లో పాంచారాత్ర మహోత్సవాలు



పూజలు చేస్తున్న మహిళలు

ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని సత్యసాయి ప్రేమ సదన్ మందిరంలో దసరా పాంచారాత్ర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమాలకు మహిళా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అన్నపూర్ణాదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి అన్నాభిషేకం, సహస్ర అర్చన, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

జూ పార్కులో 2 నుంచి వన్య ప్రాణుల సప్తాహాలు

ఆరిలోవ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో అక్టోబరు 2వ తేదీ నుంచి 8 వరకు వన్య ప్రాణుల సప్తాహాలు నిర్వహిస్తున్నట్టు జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వన్య ప్రాణుల సంరక్షణ, విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో వన్యప్రాణుల వారోత్సవాలు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని వయసులు వారు పాల్గొనవచ్చని తెలిపారు. వివిధ పోటీల్లో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని కోరారు. బర్డ్ వాక్, రేఖా చిత్రాల పోటీలు, ప్రసంగం, ఫొటోగ్రఫీ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్టు క్యూరేటర్ తెలిపారు విజేతలకు మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు బహుమతులను ప్రదానం చేయనున్నట్టు ఆమె తెలిపారు. వివరాలకు జూ ఎడ్యుకేషన్ అధికారి సెల్ 78936 32900లో సంప్రదించాలని సూచించారు.

సినిమా గైడ్

- **ఓజీ** : మెలోడి, శారదా, జగదాంబ, రమాదేవి, సంగం, శరత్, లీలామహల్, శ్రీరామ, కిన్నెర, కామేశ్వరి, గోకుల్, వెంకటేశ్వర-1,2, శ్రీకన్య-2, శ్రీకన్య హెవెన్-3, మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య మౌర్య (గోపాలపట్నం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం)
- **మిరాయి** : లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-1(పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **కిష్కింధపురి** : శ్రీరామా, నరసింహ (గోపాలపట్నం), (గాజువాక),
- **ఘాటీ** : గోకుల్, ముక్తాస్, (గాజువాక)
- **మహావతార్ నరసింహ** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 25, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 44, బెండకాయలు 30, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 36, బీరకాయలు 32, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 18, క్యారెట్ 48, దొండకాయలు 36, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 70, బరబాటి 36, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 60, బద్దచిక్కుడు 50, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 32, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 32, చిలగడదుంపలు 32, కంద 44, దేముడు చిక్కుడు 60, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 80, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 5, పాలకూర (కట్ట) 5, తోటకూర (కట్ట) 5, మామిడికాయలు 70, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 80, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)	(వంద - రూ.లలో)
విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	115
లైవ్ ధర	135
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250

మహిళా ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించండి

- ఆర్టీసీ సిబ్బందికి ఆర్‌ఎం సూచన



మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్‌ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మహిళా ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు అధికారులు, సిబ్బందికి సూచించారు. వాల్తేరు డిపోలో మంగళవారం జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ స్త్రీశక్తి అమలు తరువాత ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందన్నారు. ఈ సమయంలో వారికి కొంత అసౌకర్యం కలిగినా నచ్చజెప్పే ప్రయత్నం చేయాలన్నారు. కాంప్లెక్సుల్లోని సిబ్బంది, కంట్రోలర్లు మహిళలకు బస్సుల సమయం, రూట్ స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. సమావేశంలో డిపో మేనేజర్ సుధాకర్, ఇతర అధికారులు సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

నేడు రైతుబజార్‌కు సెలవు రద్దు

ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ రైతు బజార్‌కు బుధవారం సెలవును రద్దు చేశారు. నగరంలోని ఒక్కో రైతు బజార్‌కు వారంలో ఒక్కోరోజు సెలవు ఉంటుంది. ప్రతి బుధవారం ఎంవీపీ కాలనీ రైతు బజార్ సెలవు. అయితే విజయదశమి సందర్భంగా అధికారులు ఈ వారం సెలవు రద్దు చేశారు. ఉదయం, మధ్యాహ్నం యథావిధిగా విక్రయాలు ఉంటాయని, ముఖ్యంగా కూరగాయలతో పాటు పువ్వులు, పండ్లు, కొబ్బరికాయలు అందుబాటులో ఉంటాయని, కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్టేట్ అధికారి వరహాలు తెలిపారు.

పోలమాంబ ఆలయంలో ఘనంగా చండీయాగం



దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

పెదవాల్తేరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యో తి) : పెదవాల్తేరులోని కరకచెట్టు పోలమాంబ దేవాలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు చండీహోమం నిర్వహించారు. భక్త లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకుడు సంప్రదాయ రీతిలో అర్చనలు, విశేష పూజలు ఉత్సవమూర్తికి అభిషేకాలు నిర్వమించారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో కళావేదికపై సత్యరాజ్ సంగీతాలయ బృందంతో అన్నమాచార్య సంకీర్తనలు, నాట్య పరిమళ మ్యూజిక్ అండ్ డాన్స్ అకా డమీ వారు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అలరించాయి. అనంతరం ఆలయ ఈవో కె.గాయత్రి చేతుల మీదుగా కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక ఉత్సవాల్లో ప్రముఖ ఆధ్యాత్మకవేత్త ఎంవీ రాజశేఖర్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'నాణ్యతా ప్రమాణాలపై దృష్టి పెట్టాలి'



ఔట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎగుమతి దారులు వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని కెన్సింగ్టన్ చెల్సియా రాయల్‌బరో డిప్యూటీ మేయర్ అరియన్ ఉదయ్ అరేటి అన్నారు. నోవాటెల్ హోటల్‌లో వీఎస్‌ఈజెడ్ మంగళవారం నిర్వహించిన ఇండియా యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఔట్‌రీచ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉత్పత్తుల నాణ్యత నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే ఉత్పత్తిదారులు గణనీయమైన ప్రయోజనం పొందుతారన్నారు. కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ రాష్ట్రంలోని ఎగుమతిదారులకు ఇండియా యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందతో కలిగే ప్రయోజనాలను వివరించారు. విశాఖ ఎస్‌ఈజెడ్ జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోష్ని కొరటి మాట్లాడుతూ ఎగుమతిదారులకు ఇండియా యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎంఈ శ్రీనివాస్ ముప్పాల, డిప్యూట డెవలప్‌మెంట్ కమిషనర్ ఏవీ శివప్రసాదరెడ్డి, శ్రావణి షిప్పింగ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సాంబశివరావు, ఈపీసీఈఎస్ చైర్మన్ శ్రీకాంత్ బాడిగ, తదితరులు మాట్లాడారు.

టీఐసీ పాయింట్ వద్ద అన్న సమారాధన

ఆరిలోవ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : దేవీ నవరాత్రుల సందర్భంగా ఆరిలోవ టీఐసీ పాయింట్ వద్ద మంగళవారం జరిగిన మహాఅన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు ప్రతాపరుద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. సుమారు 5000 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ 12వ అధ్యక్షుడు గాడి సత్యం, 11వ వార్డు అధ్యక్షుడు ముగడ రాజారావు, వి మార్ట్ జూయలరీ అధినేత కాకి గంగరాజు, రమేశ్, రాపత్రి గణపతి తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం


శారదామాతకు పంచామృతాభిషేకం

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయిధ్యానమందిరంలో మంగళవారం ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి దాసరి శ్రీరామమూర్తి దంపతులతో కుంజర మహా గణపతి, శారదామాత, నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వాములకు జల, పంచామృతాభిషేకాలు జరిగాయి. సాయిబాబాకు కూడా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు వివిధ అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నరసింహనగర్ రైతుబజారుకు నేడు సెలవు రద్దు

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దసరా పండగ సందర్భంగా బుధవారం నరసింహనగర్ రైతుబజారును తెరవనున్నట్లు ఎస్టేట్ అధికారి పి.కొండబాబు తెలిపారు. వినియోగదారులకు ఇప్పటికే తాము మైక్‌లో తెలియజేసినట్లు చెప్పారు. ప్రతి బుధవారం రైతుబజారుకు సెలవు ఉండేదని, దాన్ని దసరా సందర్భంగా రద్దు చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డీడీ ప్రకటించారన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

హనుమంతు సేవలు స్ఫూర్తిదాయకం

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో పనిచేసిన జీవీఎంసీ ఆర్‌బీఎంయూపీ ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ప్రభాకర్ సేవలు స్ఫూర్తిదాయకమని సహచర ఉపాధ్యాయులు కొనియాడారు. మంగళవారం జీవీఎంసీ పరిధి 31వ వార్డు రమాదేవి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం సేవలందించిన హనుమంతు ప్రభాకర్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు.

నవంబరు 20 నుంచి గోవా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ బ్రాడ్ కాస్టింగ్ అండ్ సమాచార శాఖ, డైరెక్టరేట్ ఆఫ్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో ఈ ఏడాది నవంబరు 20 నుంచి 28 వరకు గోవాలోని పాంజి ప్రాంగణంలో 56వ అంతర్జాతీయ గోవా ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్టు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. 18 సంవత్సరాలు వయసు దాటినవారు ఇందులో పాల్గొనవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని డెలిగేట్స్ పాస్ పొందిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ఇతర వివరాలకు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శి బి.చిన్నారావును ఫోన్ (94415 71581)లో సంప్రదించాలని కోరారు.

చెట్టు కూలి తెగిపడిన విద్యుత్ హెచ్‌టీ లైన్లు

మాధవధార, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉత్తర నియోజకవర్గంలోని 51వ వార్డు 48ఎ బస్సులు తిరిగే మెయిన్ రోడ్డులో సోమవారం అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో కురిసిన భారీ వర్షానికి ఓ చెట్టు విరిగి పడటంతో హైటెన్షన్ విద్యుత్ తీగెలు తెగిపడ్డాయి. అదృష్టవశాత్తూ, అర్ధరాత్రి వేళ కావడంతో ఎలాంటి ప్రాణప్రమాదం జరగలేదు. మాధవధార ఎన్‌ఎస్‌టీఎల్ విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది సరఫరాను ఆపేసి తక్షణ చర్యలు చేపట్టారు. ప్రమాదంతో మాధవధార, ఉడాకాలనీ, కళింగనగర్, అంబేడ్కర్ కాలనీ ప్రాంతాలకు అర్ధరాత్రి రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కాస్త ఉపశమనం ఇచ్చాక, తిరిగి నివాసిత ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మంగళవారం ఉదయం 8 గంటల తర్వాత జీవీఎంసీ సిబ్బంది చెట్టును పూర్తిగా తొలగించాక, విద్యుత్ స్తంభాలపై కొత్త హెచ్‌టీ వైర్లు అమర్చి సరఫరాను పునరుద్ధరించారు. ఏఈ వెంకటేష్, సిబ్బంది సేవలందించారు.

గిరిజన గ్రామాల్లో నృసింహ దీక్షల ప్రచారం


గిరిజనులకు ఫొటోలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సింహాచలం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి క్షేత్ర మహాత్మ్యం, నృసింహ దీక్షలను గిరిజన గ్రామాల్లో సింహాద్రిమఠం వ్యవస్థాపకులు కసిరెడ్డి సురేంద్రబాబు ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలంలోని పలు గ్రామాల్లో తన బృందంతో పర్యటించి గిరిజనులకు హిందూ ధర్మ ప్రత్యేకతలను వివరించడంతో పాటు సింహాద్రినాథుని ఫొటోలు, వస్త్రాల ను ఉచితంగా అందజేశారు.


శంకర నారాయణ అలంకరణలో దర్శనమిస్తున్న వెంకటేశ్వర స్వామి


సీతంపేటలో దుర్గాదేవి అమ్మవారు


అబిద్‌నగర్‌లో ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

భక్తిశ్రద్ధలతో దుర్గాష్టమి పూజలు

సీతమ్మధార, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దుర్గాష్టమి వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ రూపాల్లో అలంకరించిన అమ్మవార్ల మండపాల్లో మహిళలు సామూహికంగా కుంకుమ పూజలు చేశారు. సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్స్‌లో గల షిరిడి సాయిబాబా, వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని దుర్గాదేవిగా, వెంకటేశ్వర స్వామిని శంకర నారాయణ అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బండారు ప్రసాద్ పర్యవేక్షణలో ఉత్సవమూర్తులను పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ప్రసాదాన్ని అందచేశారు.

అబిద్‌నగర్‌లో...

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 44వ వార్డు అబిద్‌నగర్‌లో మహిళలు ఏర్పాటు చేసిన దుర్గమ్మను మంగళవారం ప్రత్యేకంగా అలంకరించారు. రెండో రోజు కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఉదయం అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మహిళల కుంకుమ పూజలు


సన్‌రైజ్ క్లబ్ వద్ద పూజల్లో పాల్గొన్న మహిళలు

కంచరపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గమ్మతల్లి మండపాల వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. జీవీఎంసీ 54వ వార్డు పరిధి సన్‌రైజ్ క్లబ్ వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుండడంతో మహిళలు, భవానీ మాలధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు కుంకుమ పూజ చేశారు. వివేకానంద వీధి, గొల్లకంచరపాలెం, బర్మాక్యాంప్, ఇందిరానగర్, సూర్యనగర్ గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కళలు మన సంస్కృతికి ప్రతిబింబాలు

▸▸ సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సలర్ ఆచార్య జీఎస్ఎన్ రాజు


సాంస్కృతిక వైభవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆచార్య జీఎస్ఎన్ రాజు తదితరులు

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కళలు మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిస్తాయని సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సలర్ ఆచార్య జీఎస్ఎన్ రాజు పేర్కొన్నారు. కళలపై మక్కువ పెంచుకోవడం ద్వారా తమలోని నైపుణ్యాన్ని వెలికితీయవచ్చన్నారు. మంగళవారం డాబాగార్డెన్స్‌లోని మెలోడి క్రియేటర్స్ కార్యాలయ ప్రాంగణంలో అక్టోబరు 4న మెలోడి క్రియేటర్స్ రజతోత్సవాల సాంస్కృతిక వైభవం పోస్టర్‌ను పలువురితో కలిసి ఆయన ఆవిష్కరించారు. సంస్థ అధ్యక్షుడు సీహెచ్‌వీ సత్యనారాయణ, కార్యదర్శి ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ అక్టోబరు 4న సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సాంస్కృతిక వైభవం, నటరత్న యువరత్న పేరున సినీ సంగీత విభావరి, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా రంగ ప్రముఖులు కొణతాల రాజు, వి.ప్రభాకర్, మేడామస్తాన్‌రెడ్డి, అరుణకాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

సీతమ్మధార, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో గల బీజేపీ కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పాల్గొని చెక్కులను అందచేశారు. 26, 43, 47, 48, 50, 53 వార్డులకు చెందిన సాయి రేవత్, వెంకట వినాయక, అమర్ కుమార్, జామి నాగమణి, సూర్యకాంతం, జైశ్రీ, రాగాల కుమార్, దుర్గారావు, జ్ఞాని కృష్ణ, సుగుణ, త్రినాథరావు, మదిన వల్లి, మల్లేశ్వరరావు, కౌశిక్ తదితరులకు రూ.18,57,619 చెక్కులను అందచేశారు. ఎవరైనా అనారోగ్యానికి గురై ఆరోగ్యశ్రీ కాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో డబ్బు ఖర్చు చేసి వైద్యం పొందినప్పుడు ఒరిజినల్ వైద్య పరీక్ష బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని, అటువంటి వారు సహాయం పొందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్యామలా దీపిక, సురేష్ బాబు, టీడీపీ నాయకులు ఎండీ నజీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'పోర్టు ఆసుపత్రిని కాపాడుకుందాం'


ర్యాలీలో ప్లకార్డులు చూపుతూ నినదిస్తున్న పోరాట సంఘం ప్రతినిధులు

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుందామని సీఐటీయూ గౌరవాధ్యక్షుడు పద్మనాభరాజు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఆసుపత్రి ప్రైవేటీకరణ చేయొద్దని చేస్తున్న నిరసన మంగళవారంతో ఏడాది పూర్తయింది. దీనిలో భాగంగా పోర్టు కార్మికులు, సీఐటీయూ నాయకులు ఆసుపత్రి ఎదుట మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పోరాటం వల్ల ఆసుపత్రికి టెండర్ వేయడానికి ఎవరూ రాలేదని, ఆసుపత్రి అభివృద్ధి కోసం పోర్టు చైర్మన్ కమిటీ వేశారని చెప్పారు. పోర్టు సొంత నిధులతోనే ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. ఆసుపత్రి ప్రైవేటీకరణ ఆలోచన అనైతికమని, ఆసుపత్రి అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని పేర్కొన్నారు. 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం సరికాదని అన్నారు. పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ఏటా మహా నగర పాలక సంస్థకు సగటున రూ.65 కోట్ల పన్నులు చెల్లిస్తున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇవ్వడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందన్నారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్లు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు కె.సత్యనారాయణ, బి.జగన్, జె.సత్యనారాయణ, గణేష్, శంకరరావు, నరసింగరావు, త్రినాథరావు, ఈశ్వరరావు, రాఘవులు పాల్గొన్నారు.

కోచ్ రామచంద్ర సేవలు స్ఫూర్తిదాయకం

▸▸ ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి ప్రశంస


కోచ్ రామచంద్రను సత్కరిస్తున్న ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి

డాబాగార్డెన్స్ సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నిస్వార్థంగా సేవలందించడం స్ఫూర్తిదాయకమని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అన్నెపు నర్సింహమూర్తి పేర్కొన్నారు. గడిచిన రెండు దశాబ్దాలుగా బాస్కెట్‌బాల్ క్రీడలో ఉచితంగా శిక్షణ ఇస్తున్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఎంపీఈడీ (కోచ్) ఎ.రామచంద్రను మంగళవారంసత్కరించారు. ఈ సందర్భంగా నర్సింహమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం యువత నిరంతరం సెల్‌ఫోన్, ఆన్‌లైన్ గేమ్‌లకు పరిమితమైపోతున్నారన్నారు. దీంతో చెడుదారిలో వెళ్లేందుకు ఎక్కువగా అవకాశం ఏర్పడుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. రామచంద్రను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని తమకు అనుభవం ఉన్న రంగాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు ఇచ్చేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. కోచ్ రామచంద్ర మాట్లాడుతూ తనకు సహాయ సహకారాలు అందిస్తున్న డా.విజయమోహన్. డా.పల్లవి, సహచరులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే సేవలందిస్తున్నానన్నారు. తన సేవలను గుర్తించి సత్కరించిన ఏసీపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు


అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది


అల్లిపురం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న 'ఆరోగ్యకరమైన మహిళ.. శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమంలో భాగంగా 41వవార్డులోని జ్ఞానాపురం పట్టణ ఆరోగ్యకేంద్రంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్యాధికారిణి లిఖిత ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మహిళలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంతో అంగన్వాడీ కార్యకర్తలు ప్రదర్శన ఏర్పాటు చేసి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా పీఎంజేఏవైపై గర్భిణులకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలను వివరించారు. వైద్యశిబిరంలో మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా జరిపారు. అనంతరం వైద్యపరికరాలు, ఆరోగ్య సంబంధ వస్తువులు, ఔషధాలపై కేంద్రం తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు జీఎస్టీ అసిస్టెంట్ చైర్మన్ డా.వినోద్‌కుమార్ అవగాహన కల్పించారు. జీఎస్టీ తగ్గింపు వలన ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ, కుష్టునివారణ అధికారి డా.రమేష్, డాక్టర్ జాన్ జుడే జాషువా, డాక్టర్ బాలాజీ, జ్ఞానాపురం, ఆర్‌పీ పేట, దయానందనగర్ ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ అందరి బాధ్యత: ఎంపీ గొల్ల బాబూరావు


కేంద్ర ఉక్కుశాఖ మంత్రి తనకు ఇచ్చిన సమాధాన ప్రతిని చూపుతున్న రాజ్యసభ సభ్యుడు గొల్లబాబూరావు

సీతంపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్ ప్లాంట్ సెంటిమెంట్‌తో కూడుకున్నదని, దీనికి క్యాప్టివ్ మైన్స్ కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు అన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఆగస్టు 20న పార్లమెంట్‌లో లిఖిత పూర్వకంగా ప్రశ్నించగా ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి సమాధానమిస్తూ ఇప్పటికే ఆర్థిక సహాయం అందించామని, ఉద్యోగులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉత్పత్తి పెంచుకొని పరిశ్రమ ముందుకు సాగటం లేదని తెలిపారన్నారు. మంత్రి సమాధానం సంతృప్తి తనకు సంతృప్తి కలిగించలేదన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లు ఇచ్చిన భరోసా ఇప్పుడు ఏమైందని, వారంతా ఇప్పుడు ఎక్కడున్నారని బాబూరావు ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేయడానికే మొగ్గు చూపుతోందని తనకు ఇచ్చిన సమాధానం ద్వారా అర్థమవుతుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సలహాలతో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు మంత్రిని కలుస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జి.వి. రవిరాజు పాల్గొన్నారు.

దశాబ్దాల కల నెరవేరిన వేళ..


తిక్కవానిపాలెం గ్రామానికి వేసిన బీటీ రోడ్డు

కంచరపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 55వ వార్డు పరిధి తిక్కవానిపాలెంలో నూతన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దశాబ్దాలుగా ఈ గ్రామం నుంచి కంచరపాలెం మెట్టుకు వెళ్లడానికి సరైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో స్థానికులు అనేక ఇబ్బందులు పడేవారు. రైల్వే స్థలం కావడంతో గతంలో ఈ ప్రాంతానికి రోడ్డు సదుపాయం కల్పించడానికి ఎవరూ ముందుకు రాలేదు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సంబంధిత అధికారులతో మాట్లాడి ఎట్టకేలకు బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం గ్రామంలో నూతన రోడ్డు పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. సుమారు రూ.20 లక్షలతో బీటీ రోడ్డు నిర్మించినట్టు గ్రామాధ్యక్షుడు ఉమ్మడి వాసుదేవరావు, కమిటీ సభ్యులు, ప్రజలు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

సింహాద్రి భక్తుల సేవలకు బ్యాటరీ కారు



సింహాచలం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సింహాద్రినాథుని దర్శనానికి విచ్చేసే భక్తుల సేవల కోసం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం సీఎస్సార్ నిధులతో బ్యాటరీ కారును సమకూర్చింది. సుమారు రూ.8 లక్షల విలువైన బ్యాటరీ కారుకు పూజలు జరిపాక కంపెనీ ఎండీ, సీఈవో శంకర్ సుబ్రహ్మణ్యం వాహన తాళాన్ని దేవస్థానం అధికారులకు అందజేశారు. ఈ వాహనాన్ని దివ్యాంగులు, వృద్ధులను బస్టాండ్ నుంచి అప్పన్న ఆలయానికి తీసుకువచ్చేందుకు వినియోగించాలని దేవస్థానం అధికారులు యోచిస్తున్నారు.

వీఎంఆర్‌డీఏ బంపర్ ఆఫర్

... 3వ పేజీ తరువాయి

ఎకరాలు, ఓపెన్ స్పేస్‌గా 2.16 ఎకరాలు విడిచిపెట్టారు. ఇవి కాకుండా మౌలిక వసతులకు కొంత స్థలం కేటాయించారు. మొత్తం 105 ప్లాట్లలో వివిధ సైజులు ఉన్నాయి. 100/90 సైజులో 1,000 చ.గజాల ప్లాట్లు 35, 50/85 సైజులో 472.22 చ.గజాల ప్లాట్లు 29, 46/90 సైజులో 460 గజాల ప్లాట్లు 4, 50/80 సైజులో 444.44 గజాల ప్లాట్లు 11, 36/55 సైజులో 220 గజాల ప్లాట్లు 13, 36/50 సైజులో 200 గజాల ప్లాట్లు 13 ఉన్నాయి. వీటిలో దేనికైనా దరఖాస్తు చేసుకోవచ్చు. మొదట వచ్చిన దరఖాస్తుల్లో 20 మందికి వేలం లేకుండా అప్‌సెట్ ధరకే ఇస్తారు.

ఇది మంచి ఆఫర్

వీఎంఆర్‌డీఏ ఇప్పటివరకూ ఇలాంటి ఆఫర్లు ప్రకటించలేదు. కొనుగోలుదారుల్లో ఆసక్తి పెంచడానికి దీనిని ప్రవేశపెట్టాము. ఈ లేఅవుట్ డేటా సెంటర్లకు దగ్గరగా ఉండడం ప్రత్యేకత. ఐటీ రంగంలో ఉన్నవారికి అక్కడ ప్లాట్ తీసుకుంటే మంచి పెట్టుబడి అవుతుంది. - విశ్వనాథన్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ

ఆటో డ్రైవర్లకు భరోసా

... 3వ పేజీ తరువాయి

వారంతా సెప్టెంబరు 17లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. జిల్లావ్యాప్తంగా 26,314 మంది 'ఆటోడ్రైవర్ సేవలో' పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆనందపురం మండలం నుంచి 1,472 మంది, భీమిలి నుంచి 1,206, పద్మనాభం నుంచి 693, పెందుర్తి నుంచి 992, జీవీఎంసీ జోన్-1 నుంచి 656, జీవీఎంసీ జోన్-2 నుంచి 4,254, జోన్-3 నుంచి 2,679, జోన్-4 నుంచి 2,011, జోన్-5 నుంచి 4,640, జోన్-6 నుంచి 4,543, జోన్-7 నుంచి 3,168 దరఖాస్తులు అందాయి. వీటన్నింటినీ పరిశీలించిన అధికారులు 25,193 మందిని అర్హులుగా గుర్తించారు. 784 మంది దరఖాస్తుదారులు అనర్హులుగా పేర్కొంటూ తిరస్కరించారు. 63 దరఖాస్తులను హోల్డ్‌లో ఉంచగా, ఎనిమిది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవికాకుండా వార్డు సచివాలయాల్లో 237 దరఖాస్తులు, ఎంపీడీవో కార్యాలయాల్లో 29 పెండింగ్‌లో ఉన్నాయి. దసరా రోజునే 'ఆటోడ్రైవర్ సేవలో' నిధులు జమ కావాల్సి ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలతో రెండు రోజులు ఆలస్యంగా అక్టోబరు నాలుగున పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నాలుగో తేదీ ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల్లో కార్యక్రమం ఏర్పాటుచేసి లబ్ధిదారులకు నిధులు జమ చేయనున్నట్టు రవాణా శాఖ జిల్లా ఉపకమిషనర్ వాసుదేవ్ తెలిపారు.

ప్రైవేటుకు గనుల సీనరేజీ కాంట్రాక్టు

... 3వ పేజీ తరువాయి

పిలవలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ జిల్లాకు టెండర్లు ఆహ్వానించగా ఈ నెలలో ఖరారు చేశారు. రెండేళ్లలో రూ.432.43 కోట్లు అంటే ఏడాదికి రూ.216.21 కోట్లు వంతున ప్రభుత్వానికి చెల్లించేలా టెండరు ఖరారుచేశారు.

గనుల శాఖలో సిబ్బంది తక్కువగా ఉన్నారు. లీజులు మంజూరు, అప్పుడప్పుడు తనిఖీలకు మాత్రమే పరిమితమవుతున్నారు. అంతేతప్ప అక్రమ క్వారీయింగ్‌ను, పర్మిట్లు లేకుండా సాగుతున్న రవాణాను అరికట్టలేకపోతున్నారు. నర్సీపట్నం పరిధి నాతవరం మండలంలో లేటరైట్ తవ్వకాలపై అనేక ఆరోపణలు ఉన్నాయి. అక్కడ తవ్విన దానికి ప్రభుత్వానికి చెల్లించే సీనరేజీకి మధ్య భారీ తేడా ఉంది. రూ.కోట్లలో ఆదాయం కోల్పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అలాగే అనకాపల్లి ప్రాంతంలో అనుమతులు లేకుండా పలువురు మెటల్ తవ్వుకుంటున్నారు. ఇంకా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. వాటికి ఎటువంటి పర్మిట్లు లేవు. ఈ నేపథ్యంలో గ్రావెల్ నుంచి లేటరైట్ వరకూ ప్రతి దానికీ సీనరేజీ వసూలు చేసే బాధ్యతను ప్రైవేటు కంపెనీకి అప్పగించారు. ఆ కంపెనీ సొంతంగా మనుషులను నియమించుకుంటుంది. పర్మిట్లు లేకపోతే వాహనాలను గనుల శాఖకు అప్పగిస్తుంది. ఆ తరువాత జరిమానా వసూలుచేసే బాధ్యత ప్రైవేటు కంపెనీ తీసుకుంది. రెండు, మూడు రోజుల్లో ప్రైవేటు కంపెనీకి ఈ బాధ్యత అప్పగించనున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

చెత్త కాంట్రాక్టర్ల మాయ!

... 3వ పేజీ తరువాయి

యంత్రాలను బిగించి, రెండు నుంచి ఆరు వరకు హుక్ లోడర్‌లు (ట్యాంకర్ లారీలు) సమకూర్చింది. ఎంఎస్ఎఫ్ వద్ద ఏర్పాటుచేసిన సీసీఎస్ ప్రాజెక్టుతోపాటు హుక్ లోడర్ల నిర్వహణను టెండరు ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించింది.

ఓపెన్ టిప్పర్లతో చెత్త తరలింపు

ఎంఎస్ఎఫ్‌ల నుంచి హుక్ లోడర్ల ద్వారా చెత్తను కాపులుప్పాడలోని యార్డుకు తరలించాల్సిన కాంట్రాక్టర్లు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. హుక్‌లోడర్లు మరమ్మతులకు గురైనా వాటికి రిపేర్లు చేయించడం లేదు. అయితే హుక్‌లోడర్లు తిరగకపోతే ఎంఎస్ఎఫ్‌లో చెత్తకుప్పలు పేరుకుపోతాయి కాబట్టి తమదైన వ్యూహాన్ని అమలుచేస్తున్నారు. క్లాప్ వాహనాల్లో వచ్చే చెత్తను హూపర్ (గల్లా)లో కాకుండా నేలపైనే అన్‌లోడ్ చేయించేస్తున్నారు. ఓపెన్ టిప్పర్లను అద్దెకు తెచ్చి రాత్రివేళ కాపులుప్పాడ యార్డుకు తరలించేస్తున్నారు. టౌన్‌కొత్తరోడ్డులోని ఎంఎస్ఎఫ్‌ను తీసుకుంటే అక్కడ సీసీఎస్ ప్రాజెక్టు కింద రెండు హూపర్‌లు (గల్లాపెట్టెలు), యంత్రాలు ఏర్పాటుచేశారు. ప్రతిరోజూ సుమారు 300 టన్నుల చెత్తను తరలించేందుకు ఆరు హుక్ లోడర్లు (టిప్పర్లను) అందుబాటులో ఉంచారు. సీసీఎస్‌ప్రాజెక్టుతోపాటు హుక్ లోడర్ల నిర్వహణ కాంట్రాక్టును టెండర్ ద్వారా రూ.2.2 కోట్లకు ఒకరికి అప్పగించారు. అయితే ఆ కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో సీసీఎస్ ప్రాజెక్టులోని ఒక యంత్రం పనిచేయడం లేదు. అలాగే రెండు హుక్‌లోడర్లు మూలనపడి ఉన్నాయి. అయినప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం రెండు గల్లాపెట్టెలు, ఆరు హుక్‌లోడర్లు పనిచేస్తున్నట్టు చూపించి జీవీఎంసీ నుంచి డీజిల్ డ్రా చేసుకుంటున్నారు. మరోవైపు ఎంఎస్ఎఫ్‌కు చేరిన చెత్తను రాత్రి వేళ ఓపెన్ టిప్పర్లలో కాపులుప్పాడ తరలిస్తున్నారు. ఇటీవల జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆ ప్రాజెక్టును పరిశీలించి కాంట్రాక్టర్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. సదరు కాంట్రాక్టర్‌ను తొలగించాలని నోటీస్ జారీచేశారు. కానీ అదే కాంట్రాక్టర్ అక్కడ పనిచేస్తుండడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళ ఓపెన్ టిప్పర్లతో చెత్తను యార్డుకు తరలిస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటో మరి.



చీపుర్లతో రహదారిని శుభ్రపరుస్తున్న ఎంఎస్ఎంఈ, ఐలా, వాసీవా సిబ్బంది

ఆటోనగర్ డీ-బ్లాకులో 'స్వచ్ఛతా పక్వాడా'

ఆటోనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆటోనగర్ డీ-బ్లాకులో మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ), విశాఖ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (వాసీవా), జీఎస్ఎంఐఏఎస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు పలుచోట్ల మొక్కలను నాటడంతో పాటు చీపుర్లతో వీధులను శుభ్రపరిచారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. తమ పరిశ్రమలతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలన్నీ శుభ్రంగా ఉండేలా చూస్తామని పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండు రంగప్రసాద్, ఐలా ఉపాధ్యక్షుడు కొల్లి ఈశ్వరరావు, ఎంఎస్ఎంఈ ఏడీ ప్రభాకర్ కుమార్, కో-ఆర్డినేటర్ చంద్రమౌళి, పారిశ్రామికవేత్తలు యార్లగడ్డ సాంబశివ రావు, ఎన్.శేషగిరిరావు, ఏకే బాలాజీ, రాంప్రసాద్, పరుచూరి ప్రభాకర్, చీకటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ 'గంధం'కు మాతృవియోగం

పెదగంట్యాడ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావుకు మాతృవియోగం కలిగింది. శ్రీనివాస రావు తల్లి గంధం సరోజని (78) సోమవారం అర్ధరాత్రి గుండె పోటుతో భానోజీతోటలోని స్వగృహంలో మృతి చెందారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మంగళవారం ఉదయం



గంధం సరోజని మృతదేహం వద్ద పల్లా శ్రీనివాసరావు, తదితరులు

ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస రావు, బొండా జగన్, రౌతు శ్రీనివాసరావు, ఏజే స్టాలిన్, బొడ్డు నరసింహపాత్రుడు, గాజువాక జడ్పీ బీఆర్ఎస్ శేషాద్రి, తదితరులు ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయి.

మలి వయసులో ప్రేమకు దూరం!



వృద్ధాప్యంలో ఒంటరవుతున్న తల్లిదండ్రులు

- మారుతున్న పిల్లల వ్యవహారశైలితోనే సమస్య
- మలిదశలో కోరుకునేది ప్రేమ, ఆప్యాయత
- వృత్తి, వ్యాపార రీత్యా దూరమవుతున్న పిల్లలు
- స్వార్థంతో పక్కన పెడుతున్న మరికొందరు

నేడు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): **పిల్లలే లోకంగా... వారి ఆలనా పాలనా... చదువు... పెళ్లి... ఇలా జీవితాలను త్యాగం చేసిన ఎంతోమంది తల్లిదండ్రులు మలి వయసులో కనీస ప్రేమకు దూరమవుతున్నారు. పలుకరించే దిక్కులేక... పట్టించుకునే పిల్లలు లేక వృద్ధాశ్రమాల్లో చరమాంకాన్ని భారంగా గడుపుతున్నారు. చిన్నప్పుడు గుండెలపై పెట్టుకుని పెంచిన పిల్లలే తీరని శోకాన్ని మిగులుస్తుండడంతో ఎంతోమంది తల్లిదండ్రులు మౌనంగా రోదిస్తున్నారు. వృద్ధాప్యంలో అండగా ఉండాల్సిన వారు అందనంత దూరానికి వెళ్లిపోవడంతో మనో వేదనకు గురవుతున్నారు. ఇది ప్రస్తుతం సామాజిక సమస్యగా మారిపోయింది.**

ప్రస్తుత తరం వృద్ధులైన తల్లిదండ్రులతో కలిసి ఉండేందుకు ఇష్టపడడం లేదు. అనేక కారణాలతో వేరయ్యేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచిన తల్లిదండ్రులు చూపించిన ప్రేమ, అనురాగాన్ని మరచిపోతున్నారు. వారు దగ్గరగానే ఉన్నా కలిసి ఉండేందుకు మొగ్గు చూపడంలేదు. ఉద్యోగం, వ్యాపారరంలాంటి కారణాలతో ఇతర ప్రాంతాల్లో నివసించేవారు కూడా తల్లిదండ్రులను తీసుకెళ్లేందుకు విముఖత చూపుతున్నారు. దీంతో ఎంతోమంది వృద్ధులు ఒంటరిగా గడపాల్సిన దుస్థితి ఎదురవుతోంది. మరికొందరు తమ తల్లిదండ్రులను

'ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాను. వారికి అన్ని సౌకర్యాలను సమకూర్చాను. కష్టపడి ఆస్తులు కూడబెట్టాను. పిల్లలు పెరిగి పెద్దవారయ్యారు. ఉద్యోగాలు రావడంతో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిపోయా రు. ఏడేళ్లుగా ఒంటరి జీవితం గడుపుతున్నాను. ఎప్పుడో వస్తే రెండు, మూడు రోజులుండి వెళ్లిపోతున్నారు. పి ల్లలతో కలిసి ఉండాలని, వారితో ఆడాలని, వారిని గుండెలపై పెట్టుకుని కథలు చెప్పాలని ఉంది. కానీ, సాధ్యం కావడం లేదు. ఈ జీవితం ఇక ఇంతే'

ఇవీ నగరానికి చెందిన 72 ఏళ్ల వృద్ధుడు నారాయణమూర్తి మాటలు.

ఇది ఆయన ఒక్కరి సమస్యే కాదు. వృద్ధాప్యంలోకి అడుగు పెట్టిన ఎంతోమంది మానసిక వేదన. వారి ఇబ్బందులను సమాజానికి తెలియజేసేందుకు ఏటా అక్టోబరు ఒకటో తేదీన ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్థానిక, ప్రపంచ కార్యాచరణను నడిపించే వృద్ధులు.. మన ఆకాంక్షలు, శ్రేయస్సు, హక్కులు థీమ్‌తో నిర్వహిస్తున్నారు.

అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వృద్ధాప్యం అత్యంత సహజం. ఈ నిజాన్ని అంగీకరించడం లేదు. భవిష్యత్తులో తమకు ఇలాంటి పరిస్థితే ఎదురవుతుందనే వాస్తవాన్ని గుర్తించడం లేదు.

అనారోగ్య సమస్యలు

వృద్ధాప్యం అంటేనే రోగాలతో సహజీవనం. వయసు పైబడిన వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువవడంతో అనేక వ్యాధులు చుట్టుముడతాయి. మోకాళ్ల నొప్పులు, షుగర్, బీపీ, మతి మరుపుతోపాటు కొంత మంది మంచంపై నుంచి లేవలేని స్థితిలోకి చేరుతారు. వారికి అండగా నిలవాల్సిన పిల్లలు పట్టించుకోకపోవడంతో వృద్ధుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో చాలామంది బతుకులు ఈడుస్తుంటే.. మరికొందరు తమ ఇళ్లల్లోనే ఒంటరిగా మిగిలిపోతున్నారు. ఆర్థికంగా స్థితిమంతులు ఈ తరహా పనులు చేసుకునేందుకు మనుషులను పెట్టుకుంటున్నా.. ఆత్మీయంగా పలకరించే వారు, ప్రేమతో భోజనం పెట్టేవారు లేక మానసికంగా కుంగిపోతున్నారు.



బాధ్యతగా భావించాలి

ముదిమి వయసులో తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలదే. ఎంతో మంది దీనిని భారంగా భావిస్తున్నారు. చివరి మజిలీలో వారికి అండగా నిలిస్తే తమ పిల్లలకు మంచిని చెప్పినట్టే నని నిపుణులు సూచిస్తున్నారు. వృద్ధులైన తల్లిదండ్రులతో ప్రతిరోజూ కొంత సమయాన్ని గడపడం, వారిని ఆనందంగా ఉంచడమే పిల్లల బాధ్యత. తప్పనిసరి పరిస్థితుల్లో ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నా ప్రతిరోజూ తల్లిదండ్రులతో మాట్లాడడం, వారి యోగ క్షేమాలు తెలుసుకోవడం, అవసరాలను తీర్చే ఏర్పాట్లు చేయాలి. తల్లిదండ్రులు బతికి ఉన్న సమయంలో పట్టించుకోకుండా, వారు చనిపోయిన తరువాత గుక్కపట్టి ఏడ్చినా ప్రయోజనం ఉండదని గుర్తుంచుకోవాలి. పిల్లల ఆలోచనల్లో మార్పు వస్తేనే పండుటాకుల వ్యథ, వేదన తీరే అవకాశం ఉంది.

నేడు, రేపు 'ఉక్కు'లోకి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అనుమతి

ఉక్కుటౌన్‌షిప్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దసరా పూజ సందర్భంగా ఉద్యోగుల కుటుంబ సభ్యులు స్టీల్ ప్లాంటులో జరిగే పూజల్లో పాల్గొనేందుకు యాజమాన్యం అనుమతి ఇచ్చిందని గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు కేఎస్ఎన్ రావు తెలిపారు. ప్లాంటులో పూజలు చేపట్టనున్న నేపథ్యంలో ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అనుమతివ్వాలని తాము కోరామన్నారు. అందుకు యాజమాన్యం స్పందించి బుధ, గురువారాల్లో ఉక్కు ఉద్యోగుల కుటుంబీకులు పూజల్లో పాల్గొనేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. అయితే కేవలం పూజలో పాల్గొనేందుకు మాత్రమే కుటుంబ సభ్యులు రావాలని, ప్లాంట్ సందర్శనకు అనుమతి లేదని పేర్కొన్నారు.

పిడుగుపడి రెండు ఆవులు మృతి



గోపాలపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పిడుగుపాటుకు రెండు పాడి ఆవులు సత్తివానిపాలెంలో మృతిచెందాయి. గ్రామానికి చెందిన పి.అప్పలరాజు పాడి ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. పశువుల నుంచి పాల సేకరణ చేశాక సోమవారం సాయంత్రం తన ఇంటి సమీపంలోని పశువుల శాల వద్ద ఆరుబయట కట్టాడు. రాత్రి వర్షం కురిసిన సమయంలో పిడుగు పడి రెండు ఆవులు మృతి చెందాయి. సుమారు రూ.లక్షన్నర నష్టం వాటిల్లిందని రైతు విలపిస్తున్నాడు.

నిర్వాసితులకు అన్యాయం చేస్తే సహించం

- త్వరలో ఢిల్లీ పార్లమెంట్ ముందు ధర్నా చేస్తాం
- ఉక్కు నిర్వాసిత సంఘ నాయకులు



నిర్వాసితులకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

ఉక్కుటౌన్‌షిప్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంట్ కోసం సర్వం కోల్పోయిన నిర్వాసితులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, ఎలాంటి ఉద్యమాలకైనా తాము సిద్ధమని ఉక్కు నిర్వాసిత సంఘం నాయకులు పేర్కొన్నారు. టౌన్‌షిప్‌లోని నెహ్రూ పార్కులో మంగళవారం నిర్వాసిత లేబర్ యూనియన్, ఐక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ అకారణంగా, అన్యాయంగా నిర్వాసిత కాంట్రాక్టు కార్మికులను తొలగించారన్నారు. నిర్వాసిత కార్మికులను తొలగించి.. ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను తీసుకువచ్చి వారికి ఉపాధి కల్పిస్తుండడం దారుణమని మండిపడ్డారు. దీంతో ప్లాంట్ కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన నిర్వాసిత కాంట్రాక్టు కార్మికులను తక్షణమే మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని, నిర్వాసితులకు ఉపాధి కల్పించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఇందులో భాగంగా త్వరలో ఢిల్లీ పార్లమెంట్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తెచ్చి పనులు చేయిస్తుండడం వల్ల ప్లాంటుకు ప్రమాదమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో నాయకులు పితాని భాస్కరరావు, ఉమ్మిడి అప్పారావు, ప్రసాద్, వంశీ కృష్ణ, రవి, రాంబాబు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



మల్కాపురం సమీప జవహర్‌నగర్‌లో విశాఖ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం సీపీ శంఖబ్రత బాగ్చి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



పొదల్లో నక్కిన కొండచిలువ... పక్కన దానిని పట్టుకుని బయటకు తీసిన స్నేక్ క్యాచర్లు

వెంకటాద్రి ఘాట్ రోడ్డులో కొండచిలువ కలకలం

పెందుర్తి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక వెంకటాద్రి ఆలయ ఘాట్ రోడ్డులో మంగళవారం కొండచిలువ కలకలం సృష్టించింది. ఇక్కడ పొదల మాటున ఉన్న 10 అడుగుల కొండచిలువను చూసి స్థానికులు బెంబేలెత్తిపోయారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించడంతో బ్లూకోట్ కానిస్టేబుల్ లెక్కల చంద్రశేఖర్‌నాయుడు అక్కడకు చేరుకున్నారు. అయితే అప్పటికే జనాలు గుమిగూడడంతో కొండచిలువ పొదల్లోకి వెళ్లిపోయింది. దీంతో స్నేక్ క్యాచర్లు కిరణ్, భాస్కర్ సమాచారం అందించడంతో వారు వచ్చి పొదల్లో వెతికి కొండచిలువను ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కొండచిలువను జూ అధికారులకు అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న రౌడీ షీటర్ అరెస్టు



రౌడీ షీటర్ కృష్ణకుమార్

గాజువాక, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న రౌడీ షీటర్‌ను గాజువాక పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. గాజువాక ప్రాంతానికి చెందిన కొరుబిల్లి కృష్ణకుమార్ మంగళవారం జింక్ గేటు వద్ద గంజాయి విక్రయిస్తున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. కృష్ణకుమార్ వద్ద నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పాత నేరస్థుడైన రౌడీ షీటర్ అని, గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే నాలుగు కేసులు ఉన్నాయని, ఇందులో ఒకటి పోక్సో కేసు అని పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ పార్థసారధి తెలిపారు.

జోన్ మార్పు సమస్యను పరిష్కరించాలని వినతి

కూర్మన్నపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జోన్ల పునర్విభజనలో భాగంగా గాజువాక నియోజక వర్గంలోని పలు గ్రామాలను పెందుర్తి జోన్‌లో విలీనం చేయడం వల్ల సుమారు 30 కిలోమీటర్లకు పైగా రాకపోకలు సాగించాల్సి ఉంటుందని, అందువల్ల ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ టీడీపీ 88వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి గొలగాని సన్యాసి రావు ఆధ్వర్యంలో యాదవజగ్గరాజుపేట గ్రామస్థులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివారావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తమ గ్రామానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న గాజువాక జోన్ పరిధిలోనే యాదవజగ్గరాజుపేట ఉండేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యే పల్లాకు వినతిపత్రం అందజేస్తున్న సన్యాసిరావు, యాదవజగ్గరాజుపేట గ్రామస్థులు

చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని..

గాజువాక: రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటున్న స్ట్రీట్ వెండర్స్, తోపుడుబండ్లను జీవీఎంసీ అధికారులు తొలగించడంతో ఎంతోమంది ఉపాధి కోల్పోయారని, వారికి న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు గాజువాక హాకర్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంగళవారం జోనల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. చిరు వ్యాపారుల బడ్డీలను తొలగించడం వల్ల రోడ్డున పడ్డారని, వారికి హాకర్స్ జోన్ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని విన్నవించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం ప్రతినిధులు కసిరెడ్డి సత్యనారాయణ, ఏజే స్టాలిన్, అప్పారావు, మోహన్, దేముడు ఉన్నారు.

అక్రమ నిర్మాణంపై కార్పొరేటర్ ఫిర్యాదు

పెందుర్తి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 97వ వార్డు పరిధి చినముషిడివాడలోని ద్రోణంరాజునగర్ సర్వే నంబర్ 109-2లోని ప్రభుత్వ స్థలాన్ని ఇటీవల వైసీపీ నుంచి బీజేపీలోకి చేరిన కార్పొరేటర్ సోదరుడు ఆక్రమించి భారీ వాణిజ్య గొడౌన్‌ను నిర్మించినట్టు టీడీపీ కార్పొరేటర్ సేనాపతి వసంత కలెక్టర్, గ్రేటర్ కార్యాలయాలకు ఫిర్యాదు చేశారు. సోమవారం జరిగిన జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ఆమె ప్రస్తావించారు. ఫిర్యాదు మేరకు ఇటీవల రెవెన్యూ సిబ్బంది ఆ స్థలంలో సర్వే చేసి 15 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినట్టు నిర్ధారించారు. ఈ వివాదం కాస్త హైకోర్టుకు ఎక్కడంతో ఈ నిర్మాణంపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని పెందుర్తి తహశీల్దార్, జోన్-8, ఆర్డీవో కార్యాలయాల అధికారులకు కోర్టు ఆదేశించింది. దీంతో తహశీల్దార్ వెంటక అప్పారావు ఈ నిర్మాణానికి సంబంధించి విద్యుత్ కనెక్షన్ కట్ చేయాలని సంబంధిత శాఖ అధికారులకు లేఖ రాశారు. సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పిస్తామని, సదరు నిర్మాణంలో 15 గజాల స్థలం ఆక్రమణకు గురైనట్టు తహశీల్దార్ తెలిపారు.

ఆహార పొట్లాల పంపిణీ

అగనంపూడి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సత్రం జంక్షన్‌లో మంగళవారం బొర్రమాంబ పారాయణ సమితి ఆధ్వర్యంలో అనాథలు, యాచకులు, వృద్ధులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. సేవా సమితి సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతివారం అన్నదానం చేస్తున్నట్టు సమితి ఆర్గనైజర్ చిత్తా రామారావు తెలిపారు. అందరూ పేదలకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రతినిధులు టి.లలితకుమారి, సన్యాసమ్మ, టి.సాయిలక్ష్మి, కుమారి,లావణ్య, జానకి, పద్మ, శోభారాణి, వెంకటలక్ష్మి, అర్జునమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఓజి** : మెలోడి, శారదా, జగదాంబ, రమాదేవి, సంగం, శరత్, లీలామహల్, శ్రీరామ, కిన్నెర, కామేశ్వరి, గోకుల్, వెంకటేశ్వర-1,2, శ్రీకన్య-2, శ్రీకన్య హెవెన్-3, మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య, మౌర్య (గోపాలపట్నం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం)
- **మిరాయి**: లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య(గోపాలపట్నం), నటరాజ్-1(పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **కిష్కింధపురి** : శ్రీరామా, నరసింహ (గోపాలపట్నం), (గాజువాక),
- **ఘాటీ** : గోకుల్, ముక్తాస్, (గాజువాక)
- **మహావతార్ నరసింహ** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 25, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 44, బెండకాయలు 30, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 36, బీరకాయలు 32, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 18, క్యారెట్ 48, దొండకాయలు 36, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 70, బరబాటి 36, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 60, బద్దచిక్కుడు 50, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 32, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 32, చిలగడదుంపలు 32, కంద 44, దేముడు చిక్కుడు 60, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 80, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 5, పాలకూర (కట్ట) 5, తోటకూర (కట్ట) 5, మామిడికాయలు 70, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 80, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు

బ్రాయిలర్

రైతు ధర	115
లైవ్ ధర	130
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

విడాకులు ఇచ్చేశారు



ప్రముఖ తమిళ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్, ఆయన సతీమణి, నేపథ్యగాయని సైంధవి చట్టబద్ధంగా విడిపోయారు. వీరికి చెన్నై ఫ్యామిలీ కోర్టు మంగళవారం విడాకులు మంజూరు చేసింది. 2013లో వివాహం చేసుకున్న వీరికి అన్వీ అనే కుమార్తె ఉంది. మనస్పర్థల కారణంగా గత యేడాది విడిపోతున్నట్టు ప్రకటించి, విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో చివరగా ఈ నెల 25వ తేదీన విచారణ జరగ్గా, జీవీ ప్రకాశ్, సైంధవి కోర్టుకు హాజరై విడిపోయేందుకు సమ్మతం తెలిపారు. అదే సమయంలో తన కుమార్తె సంరక్షణ బాధ్యతలను సైంధవి స్వీకరించడానికి తనకెలాంటి అభ్యంతరం లేదని జీవీ ప్రకాశ్ న్యాయమూర్తికి తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ కేసు తుది తీర్పును మంగళవారం కోర్టు వెలువరించింది. జీవీ ప్రకాశ్ - సైంధవి దంపతులకు విడాకులు మంజూరు చేస్తూ, కుమార్తె సంరక్షణా బాధ్యతలను సైంధవికి అప్పగిస్తున్నట్లు ప్రకటించింది.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

కౌబాయ్‌గా మళ్లీ వస్తున్న మెగాస్టార్



మెగాస్టార్ చిరంజీవి నటించిన ఏకైక కౌబాయ్ చిత్రం 'కొదమసింహం'. చిరంజీవి, శ్రీదేవి జంటగా నటించిన సూపర్ హిట్ చిత్రం 'జగదేకవీరుడు-అతిలోకసుందరి' విడుదలైన సరిగ్గా మూడు నెలలకు అంటే 1990 ఆగస్టు 9న కొదమసింహం విడుదలైంది. ఆ సమయంలో వస్తున్న చిత్రాలకు భిన్నంగా ఉండడంతో ప్రేక్షకులు ఈ సినిమాను బాగా ఆదరించారు.
కైకాల సత్యనారాయణ సమర్పణలో ఆయన సోదరుడు నాగేశ్వరరావు నిర్మించిన 'కొదమసింహం' చిత్రానికి మురళీమోహనరావు దర్శకుడు. ఈ సినిమాలో చిరంజీవి సరసన రాధ, సోనమ్, వాణీవిశ్వనాథ్ నటించారు. మోహన్‌బాబు పోషించిన కామెడీ విలన్ పాత్ర 'సుడిగాలి' ఈ చిత్రానికి మరో ఆకర్షణ. 'కొదమసింహం' చిత్రాన్ని 4కెలోకి మార్చి, 5.1 డిజిటల్ సౌండింగ్ వంటి అదనపు హంగులు చేకూర్చి నవంబర్ 21న మళ్లీ విడుదల చేయనున్నారు. విజయదశమి సందర్భంగా చిత్ర నిర్మాత నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. సంగీత దర్శకత్వ ద్వయం రాజ్-కోటి స్వరపరిచిన పాటలు ఈ చిత్రానికి మరో హైలైట్.

శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్నా



ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి పాన్ ఇండియా చిత్రం 'హనుమాన్' బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన విషయం తెలిసిందే. దీనికి సీక్వెల్‌గా 'జై హనుమాన్' రూపుదిద్దుకుంటోంది. ఈ యూనివర్స్‌లో వస్తోన్న మూడో ప్రాజెక్టు 'మహాకాళి'. దీనికి ప్రశాంత్ వర్మ కథను సమకూర్చగా, పూజ అపర్ణ కొల్లూరు తెరకెక్కిస్తున్నారు. ఆర్కేడీ స్టూడియోస్ బేనర్‌పై రివాజ్ రమేశ్ దుగ్గల్ నిర్మిస్తున్నారు. హిందీ చిత్రం 'ఛావా'లో ఔరంగజేబు పాత్రను అద్భుతంగా పోషించిన అక్షయ్ ఖన్నా 'మహాకాళి'లో అసురుల గురువు శుక్రాచార్యుడిగా కనిపించనున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం. తాజాగా అక్షయ్ పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఒక భారీ కోట ముందు నిలబడి ఉన్నట్లు ప్రజెంట్ చేసిన తీరు ఆకట్టుకుంటోంది. కాగా, ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తయినట్లు చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సురేశ్ రగుతు, సంగీతం: స్మరణ్ సాయి.

సవాళ్లకు సిద్ధమే



సవాళ్లకు తానెప్పుడూ సిద్ధమే అంటున్నారు బాలీవుడ్ అగ్ర కథానాయిక దీపికా పదుకొనే. ఐఎండీబీ తాజాగా పాతికేళ్ల భారతీయ సినిమా (2000-2025) జాబితాను విడుదల చేసింది. అందులో అత్యంత ప్రజాదరణ పొందిన నటీనటుల్లో దీపికా పదుకొనే నాలుగో స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో స్థానం దక్కడంపై దీపిక మాట్లాడుతూ 'కెరీర్ ఆరంభం నుంచే సినీరంగంలో మహిళలు ఎలా నడుచుకోవాలో తరచూ నాకు చెప్పేవారు, అయితే అలాంటి మూస ధోరణిని సవాల్ చేయాలని నేను అప్పుడే నిర్ణయించుకున్నాను. ఏదైనా నచ్చకపోతే వెంటనే ప్రశ్నించేదాన్ని. మహిళలు అణిగిమణిగి ఉండాలన్నట్లు ప్రవర్తించే ధోరణిని ఎదుర్కోవడం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తుందని నాకు తెలుసు. అయినా నేను వెనుకాడలేదు. నా కుటుంబం, అభిమానులు, సహచరులు నాకు అండగా నిలిచారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా నాకు నచ్చినట్లు ఉండగలిగే శక్తిని, ధైర్యాన్నిచ్చారు. చివరకు నా నమ్మకం నిజమైంది. నా తర్వాతి తరం కథానాయికలకు ఒక కొత్తదారిని వేయగలిగాననే సంతృప్తి నాకు ఉంది' అని చెప్పారు. ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న 'స్పిరిట్' చిత్రం నుంచీ, అలాగే నాగ్ అశ్విన్ 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ నుంచి ఆమె వైదొలగారు. 8 గంటల పని నిబంధనకు మేకర్స్ అంగీకరించకపోవడంతో ఆమె ఆ సినిమాల నుంచి వైదొలగారనే ప్రచారం జరిగింది. ఆ సమయంలో చెలరేగిన వివాదంపై దీపిక ఇలా పరోక్షంగా స్పందించారని బాలీవుడ్ విశ్లేషకులు అంటున్నారు.

ఉత్కంఠకు గురిచేసే ఆర్యన్



విష్ణు విశాల్, శ్రద్ధా శ్రీనాథ్ జంటగా ప్రవీణ్ కె తెరకెక్కించిన పరిశోధనాత్మక ఉత్కంఠ భరిత చిత్రం 'ఆర్యన్'. శుభ్ర, ఆర్యన్ రమేశ్, విష్ణు విశాల్ నిర్మాతలు. ఈనెల 31న తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ టీజర్‌ని విడుదల చేశారు. ఓ హత్య కేసును దర్యాప్తు చేస్తోన్న విష్ణు విశాల్ పాత్రను టీజర్‌లో ఆసక్తికరంగా పరిచయం చేశారు. తనదైన శైలిలో, విభిన్నమైన నటనతో విశాల్ ఆకట్టుకున్నారు. 'రాట్ససన్' విజయం తర్వాత విష్ణు విశాల్ మరోసారి 'ఆర్యన్'లో పోలీస్ అధికారి పాత్రను పోషిస్తున్నారు.

రెండొందల కథలు విని.. ఓకే చేశారు



కన్నడ చిత్ర కథానాయకుడు శ్రీమురళి కొత్త చిత్రం 'పరాక్' మంగళవారం బెంగళూరులో మొదలైంది. అక్కడి బండి మహాకాళి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో చన్నగిరి శాసన సభ్యుడు శివగంగ బసవరాజు తొలి క్లాప్ ఇచ్చి షూటింగ్‌కు శ్రీకారం చుట్టారు. హలేశ్ కోగుండి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. 'ఇది ఒక వింటేజ్ స్టైల్ సినిమా. దాదాపు రెండొందల కథలు విని ఈ కథ ఓకే చేశాను. రెగ్యులర్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభమవుతుంది' అని శ్రీమురళి చెప్పారు. బ్రాండ్ స్టూడియోస్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి చరణ్‌రాజ్ సంగీత దర్శకుడు.



జాంబీ నేపథ్యంలో రణ్‌వీర్ చిత్రం



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ జాంబీ నేపథ్యంలో కొత్త సినిమా చేయబోతున్నారు. ఈ చిత్రానికి జై మెహతా దర్శకత్వం వహించనున్నారు. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ బేనర్‌పై రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి 'ప్రళయ్' అనేది వర్కింగ్ టైటిల్. రణ్‌వీర్ సింగ్ ప్రస్తుతం 'డాన్-3' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఇది పూర్తవడానికి మరో ఆరు నెలలు పడుతుంది. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనుందని, ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయని బాలీవుడ్ మీడియా కథనం. మరో వైపు రణ్‌వీర్ సింగ్ సరసన నటించబోయే స్టార్ కథానాయిక కోసం చిత్రబృందం అన్వేషిస్తోంది.

ఘనంగా బెంగాలీల దుర్గాపూజోత్సవం


దుర్గా పూజల్లో బెంగాలీలు

మహారాణిపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉత్సవ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బెంగాలీలు దుర్గా పూజలను వైభవంగా నిర్వహించారు. మహారాణిపేటలోని అంకోశా సమావేశమం దిరంలో దసరా వరకు నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారిని వివిధ అలంకారాల్లో పూజిస్తారు.





సింహగిరి నూతన మెట్లమార్గం పూర్తి


సిద్ధమైన మెట్లమార్గం

సింహాచలం, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): సింహగిరిపై జోడుభద్రాల నడుమ నూతన మెట్లమార్గం నిర్మాణం పూర్తైంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న జరిగిన అప్పన్న నిజరూప దర్శనం రోజున కురిసిన భారీ వర్షానికి గోడ కూలిన ఘటనలో భక్తులు మృతి చెందడంతో ఈ మార్గాన్ని మూసివేశారు. దీంతో సుమారు రూ.18లక్షలు వెచ్చించి నూతన మెట్లమార్గాన్ని 28 రోజుల్లో పూర్తిచేశారు. విజయదశమి రోజున స్వామివారిని ఇదే మార్గంలో పల్లకిలో కొండదిగువ శమీపూజోత్సవానికి తరలించేలా అధికారులు నిర్ణయించారు.

ట్రావెల్స్ బస్సులపై 28 కేసులు నమోదు


బస్సులను తనిఖీ చేస్తున్న అధికారులు

మురళీనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నిబంధనలు అతిక్రమించిన 28 ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ ఉప ప్రాంతీయ కార్యాలయ అధికారులు కేసులు నమోదు చేశారు. పర్మిట్లు లేకుండా, టాక్స్‌లు చెల్లించకుండా దసరా సందర్భంగా వాహనాలను నడుపుతూ అధిక ధరలు వసూలు చేయడం, మోతాదు మించి ప్రయాణికులను రవాణా చేస్తుండడంతో కేసులు నమోదు చేశామని ఇన్‌చార్జి డీటీసీ ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. కేసులు నమోదుచేసిన బస్సుల నుంచి రూ.4.82 లక్షలు అపరాధరుసుం వసూలు చేశామన్నారు.

ఇస్కాన్‌లో రావణ దహనం రేపు

సాగర్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దసరా సందర్భంగా సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరం వద్ద గురువారం రావణ దహనం నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు సాంబదాస్ తెలిపారు. సీతారామ, లక్ష్మణ, హనుమంతులకు ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. రాత్రి 7 గంటలకు 50 అడుగుల భారీ రావణ ప్రతిమను దహనం చేసే కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

కనీస వేతనాల సలహా మండలిలో నలుగురు

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలిలో జిల్లాకు చెందిన నలుగురు డైరెక్టర్లుగా నియమితులయ్యారు. టీడీపీ నుంచి వాసుపల్లి రామ్‌కుమార్(దక్షిణ), జనసేన నుంచి తెలుగులక్ష్మి (దక్షిణ), బాలిరెడ్డి అప్పారావు (పెందుర్తి), బీజేపీ నుచి పొలమర శ్రీనివాసరావు (ఉత్తర) ఉన్నారు.

రెండు కూనలకు జన్మనిచ్చిన సింహం

ఆరిలోవ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో గల కుమారి అనే 6 సంవత్సరాల సింహం రెండు కూనలకు సోమవారం జన్మనిచ్చినట్టు సమాచారం. ప్రస్తుతానికి తల్లి సింహంతో పాటు కూనలు ఆరోగ్యంగా ఉన్నట్టు తెలిసింది. సాధారణంగా సింహాలకు కూనలు పుట్టిన తర్వాత 15 రోజుల వరకూ కళ్లు తెరచుకోవు. తల్లి సింహానికి ప్రొటీన్ ఆహారాన్ని జూ పశువైద్యుడు భానుప్రకాశ్ పర్యవేక్షణలో అందిస్తున్నారు. గతంలో కూడా కుమారి రెండు కూనలకు జన్మనివ్వగా, అవి పుట్టిన కొద్ది సే పటికే మృతి చెందాయి. అలాంటి పరిస్థితి ఎదురుకాకుండా జూ పశువైద సిబ్బంది జాగ్రత్తలు తీసుకొంటున్నారు.

జీఎస్టీ సంస్కరణలపై వాడవాడలా ప్రచారం

» టీడీపీ విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జీ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న గండి బాబ్జీ, టీడీపీ నాయకులు

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణలతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జీ పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పేరిట జిల్లాలో సెప్టెంబరు 26 నుంచి అక్టోబరు 19 వరకు ప్రచారం చేస్తున్నామన్నారు. వాణిజ్య సంస్థలు, వ్యాపారులకు జీఎస్టీ ప్రయోజనాలు తెలియజేస్తున్నామన్నారు. సంస్కరణల ప్రభావంతో తగ్గిన ధరలను ప్రజలకు వివరించాలని సూచించారు. విశాఖలో వచ్చేనెల జరిగే పెట్టుబడుల సదస్సుకు అనేకమంది పారిశ్రామికవేత్తలు హాజరవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. విశాఖ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ ధరలు పెరగడమేనని, కూటమి ప్రభుత్వంలో తగ్గుదల చూస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్, కార్యదర్శి కోరాడ రాజబాబు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, శరగడం రాజశేఖర్, గొంప సత్యనారాయణ, మోహిత్ నరసింహ, ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎస్టీపై ప్రచారం కోసం రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

డీఐఈవోగా ఉమారాణి

మద్దిలపాలెం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (ఎఫ్ఏసీ)గా చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమారాణి నియమితులయ్యారు. ఇప్పటి వరకు డీఐఈవోగా పనిచేసిన ఎం.ఆదినారాయణ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆ స్థానంలో ఉమారాణిని నియమిస్తూ బోర్డు డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఆదినారాయణను సత్కరించారు.

మసాజ్ ముసుగులో వ్యభిచారం

» నిర్వాహకుడు, విటుడు అరెస్టు

విశాఖపట్నం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మసాజ్ ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న స్పాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి, నిర్వాహకుడితో పాటు విటుడుని అరెస్టు చేశారు. సీతమ్మధార అల్లూరిసీతారామరాజు విగ్రహం వెనుక వైపున సాయి థాయ్‌స్పా పేరుతో మసాజ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. అక్కడ వ్యభిచారం జరుగుతున్నట్టు సమాచారం అందడంతో సీపీ శంఖబ్రతబాగ్చి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి స్పాపై దాడిచేసి వ్యభిచారం జరుగుతున్నట్టు గుర్తించారు. దీంతో నిర్వాహకుడితోపాటు విటుడుని అరెస్టు చేశారు. స్పాలో ఉన్న ముగ్గురు యువతులను పునరావాసకేంద్రానికి తరలించారు.

క్రైం... crime news

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ఆనందపురం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉరి వేసుకుని గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన వెల్లంకి జాతీయ రహదారి పక్కన వెలుగుచూసింది. సీఐ చింతా వాసునాయుడు తెలిపిన వివరాల మేరకు.. పిన్నింటి వారి కళ్లాలోని ఎర్నమ్మ గుడి సమీపంలో ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని మృతిచెందాడు. సచివాలయం మహిళా పోలీసు బి.శ్యామలకు సమాచారంమేరకు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడి వయసు సుమారు 40 ఏళ్లు ఉంటుందని, లేత చింతపిక్క రంగు షర్టు ధరించి మాసిన గెడ్డంతో ఉన్నాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

గోపాలపట్నం, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): హత్యా యత్నం కేసులో నిందితుడు ఏనుగుల నాగరాజును అరెస్టు చేసినట్టు సీఐ లెంక సన్యాసినాయుడు తెలిపారు. వివాహేతర సంబంధాల నేపథ్యంలో ఇద్దరు ఘర్షణ పడినట్టు తేలిందన్నారు. గణపతినగర్ కాలనీకి చెందిన మహిళతో ఏనుగుల నాగరాజుకు వివాహేతర సంబంధం ఉంది. ఆమె మరొకరితోనూ ఇలాంటి వ్యవహారం నడుపుతోంది. ఈ క్రమంలో సెప్టెంబరు 27 రాత్రి నాగరాజు ఆమె ఇంటికి వెళ్లి మేడపై మాటువేశాడు. రాత్రి ఒంటి గంట సమయంలో ఆమె ద్విచక్ర వాహనంపై గౌరినాయుడును తీసుకువచ్చింది. వారిద్దరూ ఇంట్లోకి వెళ్తుండగా నాగరాజు గొడవపడ్డాడు. ఈ క్రమంలో చాకుతో దాడి చేశాడు. ఈ ఘటనలో గౌరినాయుడుకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులకు ఫిర్యాదు చేయగా నాగరాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

గాజువాక, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై వచ్చిన వ్యక్తి మహిళ మెడలో పుస్తెలతాడును అపహరించాడు. ఈ సంఘటన జీవీఎంసీ 67వ వార్డు సాయిరాంనగర్‌లో మంగళవారం జరిగింది. కాలనీకి చెందిన అల్లాడ పద్మావతి ఉదయం ఇంటి ఆవరణలో బట్టలు ఉతుకుతుండగా ఓ వ్యక్తి వచ్చి ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తెల తాడును తెంచుకుని ద్విచక్ర వాహనంపై పరారయ్యాడు. ఇదంతా అక్కడ ఓ ఇంట ఉన్న సీసీ కెమెరాలో రికార్డయింది. ఫిర్యాదుమేరకు గాజువాక పోలీసులు వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.